@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

MANA MI VARTA NEWS

www.mivaartanews.com

TGBIL/25/A0512

శనివారం

31 అక్టోబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

సంపుటి : 02

సంచిక : 118

పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్ఫూర్ తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం

కొత్తవారికీ అవకాశం ఉంటుంది

ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు

91-8522888459 9515342857



యూపీలో మళ్లీ బీజేపీదే అధికారం

- యూసీసీ అమలు చేస్తాం
- 30 ఏళ్ల వరకు ఎస్పీకి అధికారం లేదు
- రామభక్తులపై కాల్పులను గుర్తుచేసిన షా
- ఓటు చోరీపై చర్చకు సిద్ధం
- యూసీసీపై దేశవ్యాప్త చర్చ



కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై కీలక నిర్ణయం

- మధ్యవర్తిగా జస్టిస్ దేశాయ్ నియామకం
- ఇరుపక్షాల అంగీకారంతో నిర్ణయం
- పరిష్కారానికి నిపుణుల సహకారం
- మధ్యవర్తిత్వానికి పూర్తి సహకారం
- నాలుగు వారాల తర్వాత సమీక్ష
- విచారణ నిలిపివేతకు గతంలో నిరాకరణ



సింగరేణి కార్మికులకు మరో బోనస్

- ఒక్కొక్కరికి రూ.1.10 లక్షలు!
- సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన ప్రభుత్వం
- ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.10 లక్షల చొప్పున చెల్లింపు
- నవంబర్ 5న కార్మికుల ఖాతాల్లోకి రూ. 419 కోట్లు జమ
- దసరా, దీపావళి బోనస్‌లు కలిపి ఒక్కో కార్మికుడికి రూ. 2.65 లక్షల లబ్ధి
- సుమారు 38,000 మంది కార్మికులకు ప్రయోజనం

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు మరో శుభవార్త అందించింది. ఇటీవల దసరా పండుగ సందర్భంగా భారీ బోనస్ అందుకున్న కార్మికులకు, ఇప్పుడు దీపావళి కానుకగా మరో భారీ బోనస్‌ను ప్రకటించింది. దీని కింద ఒక్కో కార్మికుడికి గరిష్ఠంగా రూ. 1,10,250 చొప్పున మొత్తం రూ. 419 కోట్లను చెల్లించనుంది. ఈ నిర్ణయంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సుమారు 38,000 మంది కార్మికులు లబ్ధి పొందనున్నారు. నెల రోజుల వ్యవధిలోనే సింగరేణి కార్మికులు రెండు భారీ బోనస్‌లు అందుకోనుండటం - మిగతా 12లో

వేగంగా హైస్పీడ్ కారిడార్లు



- హైస్పీడ్ రైళ్ల పనులు వేగవంతం చేయాలి
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు సీఎం రేవంత్ విజ్ఞప్తి
- కొత్త రైలు మార్గాలకు ప్రతిపాదనలు
- రీజినల్ రింగ్ రైలుకు విజ్ఞప్తి
- బైపాస్ లైన్లకు మంజూరు కోరుతూ
- అనంతరంలో మెగా డిపో

న్యూఢిల్లీ

తెలంగాణకు ప్రతిపాదించిన హైస్పీడ్ రైలు కారిడార్ల పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కోరారు. శుక్రవారం ఢిల్లీలోని రైల్ భవన్‌లో కేంద్ర మంత్రితో సమావేశమైన సీఎం రాష్ట్రానికి సంబంధించిన పలు రైల్వే ప్రాజెక్టులపై చర్చించారు. హైదరాబాద్-పుణె, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్లకు సంబంధించి కేంద్రం ప్రతిపాదించిన అలైన్‌మెంట్‌లో - మిగతా 12లో



ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

- ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ సమీపంలో కుప్పకూలిన హెలికాప్టర్
- బద్రీనాథ్ నుంచి బయల్దేరిన కాసేపటికే గాల్లో సంబంధాలు కోల్పోయిన విమానం
- మృతుల్లో పైలట్‌తో పాటు కర్ణాటకకు చెందిన ఐదుగురు యాత్రికులు
- ప్రమాదం నేపథ్యంలో ట్రాన్స్ భారత్ ఏవియేషన్ సేవలు తాత్కాలికంగా నిలిపివేత
- వరుస ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేసిన మాజీ సీఎం హరీశ్ రావత్



ప్రతి పల్లెకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక!

- దేశంలోనే తొలిసారిగా జీపీఎస్ఏపీ
- ఐదేళ్ల అభివృద్ధికి కార్యాచరణ
- మూడు భాగాలుగా ప్రణాళిక
- ప్రతి గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్
- ఇంటింటికీ వెళ్లి డేటా సేకరణ
- తప్పుడు సమాచారమిస్తే చర్యలు
- నెలవారీ సమావేశాల్లో సమీక్ష
- కలెక్టర్లకు పర్యవేక్షణ బాధ్యత

హైదరాబాద్

తెలంగాణలోని పల్లెలను సమగ్రంగా అభివృద్ధి చేసి, 'రైజింగ్ తెలంగాణ-2047' లక్ష్య సాధనలో భాగస్వాములను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా దేశంలోనే తొలిసారిగా రాష్ట్రంలోని ప్రతి గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీఎస్ఏపీ-2026) రూపొందించేందుకు శ్రీకారం చుట్టింది. గ్రామాల ప్రస్తుత పరిస్థితులు, అవసరాలు, వనరులు, అభివృద్ధి పనుల వివరాలతో - మిగతా 12లో



49.6 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి

- 2.6 శాతానికి తీవ్ర పేదరికం.. ఉపాధితో తగ్గిన పేదరికం
- సంక్షేమ పథకాలతో ఊరట.. 2028 నాటికి మరింత తగ్గుదల
- గ్రామీణ ప్రాంతాల్లో పురోగతి.. వీడని ఆదాయ అసమానతలు

మియాపూర్ 550 ఎకరాలపై కేసీఆర్ కన్ను!



- భూములను కాపాడేందుకు సుప్రీంకోర్టులో పోరాడాం
- కేసీఆర్‌పై సీఎం తీవ్ర ఆరోపణలు
- రూ.50 వేల కోట్ల భూములకు రక్షణ
- వేలం వేసి సంక్షేమానికి నిధులు
- కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ
- హరీశ్‌రావు బంధువుపై ఆరోపణలు
- పద్మాలయ, ల్యాంకో భూముల ప్రస్తావన
- 400 ఎకరాలకు ఫెన్సింగ్
- ప్రభుత్వ భూములుగా రికార్డులు

హైదరాబాద్

మియాపూర్‌లోని 550 ఎకరాల విలువైన భూములను స్వాధీనం చేసుకునేందుకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్, ఆయన బంధువులు ప్రయత్నించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ భూముల వ్యవహారంలో గోల్డ్‌స్టోన్ ప్రసాద రావు కీలకంగా వ్యవహరించారని, బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుకు ఖరీదైన కారును బహుమతిగా ఇచ్చారంటూ సీఎం వ్యాఖ్యానించారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన మియాపూర్ భూముల వ్యవహారంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రభుత్వ భూముల పరిరక్షణపై వివరించారు. మియాపూర్‌లోని 550 ఎకరాల భూములను కాపాడేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని రేవంత్‌రెడ్డి విమర్శించారు. కొందరు అధికారులను అడ్డుపెట్టుకుని భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించారని, ఈ వ్యవహారంలో - మిగతా 12లో

జనవరి 25 నుంచి జనగణన

- ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు మినహాయింపు
- మార్చి 1 అర్ధరాత్రి కీలక గడువు
- జనవరి 10 నుంచే స్వీయ నమోదు
- రెండు దశల్లో జనాభా లెక్కింపు
- జనగణనకు రూ.11,718 కోట్ల కేటాయింపు
- కరోనా కారణంగా ఐదేళ్లు ఆలస్యం
- చివరిసారిగా 2011లో జనాభా లెక్కింపు





ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

- చివరి శ్వాస వరకు ప్రజాసేవ.. దేశం కష్టాల్లో ఉంటే సంబరాలా?
- ఎరువులు, గ్యాస్‌పై దుష్ప్రచారం.. రైతులపై ధరల భారం పడనివ్వం
- రైతు సంక్షేమమే లక్ష్యం.. పీఎం-కిసాన్‌కు రూ.4.5 లక్షల కోట్లు
- బనాస్కాంత రైతులపై ప్రశంసలు.. పశుసంవర్ధక రంగానికి ప్రోత్సాహం

సంపాదకీయం

రాజకీయ మనుగడగా నిత్యావసరాలు


రాజకీయాల్లో ప్రభుత్వాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రగిలేందుకు పెద్ద పెద్ద సమస్యలో లేదా సిద్ధాంతపరమైన విభేదాలో అవసరం లేదు. సగటు సామాన్యుడి రోజువారీ కిచెన్ బడ్జెట్ తలకిందులైతే చాలు! కడుపు నిండా తినే కూరగాయలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటినప్పుడు, ప్రజల్లో వ్యక్తమయ్యే ఆగ్రహం నేరుగా పాలకపక్షాల గ్రాఫ్‌ను వేగంగా పడదోస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపిన ఎల్ నినో తీవ్రత వల్ల ఏర్పడిన అకాల వర్షాలు, పండగల రద్దీ, వాతావరణ మార్పుల ధాటికి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోనూ నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ధరల మంట ప్రజావ్యతిరేకతగా మారకముందే అదుపుచేసేందుకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రూ.కోట్ల ఆర్థిక భారాన్ని మోసేందుకు సిద్ధపడుతుండటం ఆసక్తికరమైన రాజకీయ సమీకరణగా మారింది.ఏపీలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం, పెరుగుతున్న ధరల నుంచి సామాన్యుడిని కాపాడేందుకు ప్రత్యేక కౌంటర్లు, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించింది. నెలకు సుమారు రూ. 100 కోట్ల వరకు అదనపు భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ, బహిరంగ మార్కెట్ ధరల కంటే చాలా తక్కువకే నిత్యావసరాలను అందుబాటులోకి తెస్తోంది. రూ.100కే కిలో కందిపప్పు, రూ.125కే లీటర్ పామాయిల్, రూ.25కే గోధుమపిండి అందించడంతో పాటు, ధరణి బ్రాండ్ బియ్యాన్ని ప్రత్యేక వాహనాల ద్వారా అందుబాటులోకి తెస్తూ మార్కెట్ ధరలపై ఒత్తిడి పెంచి అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.మరోవైపు తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజల అసంతృప్తిని చల్లబరిచేందుకు ఏకంగా రేషన్ కార్డుదారులకు ప్రత్యేక నిత్యావసరాల కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోంది. కేవలం బియ్యం మాత్రమే కాకుండా, పప్పు దినుసులు, వంటనూనెలు, గోధుమపిండి, చక్కెర వంటి 6 రకాల నిత్యావసరాలతో కూడిన సబ్సిడీ కిట్లను అందించడం ద్వారా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పౌరసరఫరాల శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. బహిరంగ మార్కెట్లో ధరలను విచ్చలవిడిగా పెంచే వ్యాపారుల నిర్బంధ తనిఖీలతో పాటు, ప్రభుత్వం నేరుగా ఈ సబ్సిడీ కిట్లను ఇవ్వడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుకూలత తెచ్చుకోవాలని భావిస్తోంది.ఆర్థికంగా తీవ్ర లోటు, రుణభారంతో సతమతమవుతున్నప్పటికీ రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణకై ఇంత భారీగా నిధులు వెచ్చించడానికి ప్రధాన కారణం ఓటు బ్యాంకు ముప్పు! ఉచిత పథకాలు ఎంత అందజేసినా, మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు పెరిగితే సామాన్యుడి పాకెట్ మనీ ఖాళీ అయిపోతుంది. దీనివల్ల ప్రభుత్వాల సంక్షేమ పథకాల ఇంపాక్ట్ సున్నాగా మారి, హామీలు ఇచ్చారు కానీ పొట్ట నింపడం లేదు అనే నిరసన స్వరం గ్రామాల్లో బలంగా వినిపించే ప్రమాదం ఉందనేది పొలిటికల్ సర్వేల హెచ్చరిక. ఈ నిత్యావసరాల ధరల నియంత్రణ అంశం రెండు ప్రభుత్వాలకు సంజీవనిలా మారనుంది. బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతరం నిఘా ఉంచడం, లభ్యత కొరత రాకుండా ముందస్తుగా దిగుమతులు చేసుకోవడం ద్వారా ప్రజాసంతోషాన్ని కాపాడుకోవడమే ఏపీ, తెలంగాణ సీఎంల ప్రధాన అజెండా.జాతీయ, అంతర్జాతీయ వాతావరణ మార్పుల వల్ల ఏర్పడిన నిత్యావసరాల కొరతను కేవలం పరిపాలనా సమస్యగా చూడకుండా, 'రాజకీయ మనుగడ' సమస్యగా భావించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు భారాన్ని తమ భుజాన వేసుకోవడం రాజకీయంగా అత్యంత వ్యూహాత్మకమైన అడుగుగా భావించవచ్చు. ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక సబ్సిడీ ప్రణాళిక ప్రకారం.. మార్కెట్‌లో కిలో రూ.160 నుంచి రూ. 180 వరకు పలుకుతున్న కందిపప్పును కేవలం రూ. 100 కే అందించనున్నారు. అలాగే లీటరు పామాయిల్‌ను రూ. 125 కే, గోధుమపిండిని కిలో రూ. 25 కే పంపిణీ చేయనున్నారు. వీటితో పాటు క్వాలిటీ బియ్యాన్ని తక్కువ ధరలకే అందించేందుకు ప్రత్యేక మొబైల్ వాహనాలు, రైతు బజార్లను విస్తృతంగా వినియోగించుకోవాలని నిర్ణయించారు. బహిరంగ మార్కెట్‌లో రేట్ల కృత్రిమ కొరతను అరికట్టేందుకు, ఉల్లిపాయల నిల్వలను కూడా నిరంతరం పర్యవేక్షించాల్సిందిగా అధికారులను సీఎం ఆదేశించారు.ప్రజా పంపిణీ వ్యవస్థ , రైతు బజార్ల ద్వారా తక్కువ ధరకు ఈ సరుకులను పంపిణీ చేయడం వల్ల రాష్ట్ర ఖజానాపై నెలకు దాదాపు రూ. 100 కోట్ల మేర అదనపు ఆర్థిక భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేశారు. అయితే, ఎంతటి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ఎల్ నినో వల్ల పెరిగిన ధరల నుంచి సామాన్యులకు ఊరట కల్పించడమే తమ కూటమి ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల కడుపు నింపే విషయంలో సంక్షేమానికి వెనుకాడేది లేదని తేల్చిచెప్పారు.దీపావళి కానుకగా అందుబాటులోకి రానున్న ఈ పథకం ద్వారా రాష్ట్రంలో కోట్లాది మంది కార్డుదారులు , సామాన్య ప్రజలు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఒకవైపు పండుగ సీజన్,మరోవైపు ఎల్ నినో ప్రభావంతో కూరగాయలు, దినుసుల ధరలు మండిపోతున్న తరుణంలో చంద్రబాబు తీసుకున్న ఈ నిర్ణయం మధ్యతరగతి గృహిణులకు ఎనలేని ఊరటనిస్తోంది. ప్రభుత్వం సకాలంలో స్పందించి చౌక ధరల సరుకులను రేషన్ డిపోల వేదికగా అందుబాటులోకి తేవడంపై పబ్లిక్ సర్కిల్స్‌లో హర్షం వ్యక్తమవుతోంది.

యువకెరటం జయకేతనం!



శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ తర్వాత మరో దేశమైన సెర్బియాలో సైతం యువతరం తడాఖా చూపింది. ఆగ్నేయ యూరోప్‌లో డాన్యూబ్, సావా నదుల సంగమస్థలమైన దాని రాజధాని నగరం బెల్‌గ్రేడ్ సోమవారం లక్షలమంది జనంతో ఉప్పొంగిపోయింది. ఒక నాయకుడంటూ లేకుండా, నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించుకోకుండా విద్యార్థులు ఏకమై నెలకొల్పిన స్టూడెంట్ లిస్ట్ పార్టీ 53.3 శాతం ఓట్లతో, 140 స్థానాల్లో జయభేరి మోగించటం ఆ విజయోత్సవానికి కారణం. 250 స్థానాలున్న పార్లమెంటుకు పన్నెండేళ్ల క్రితం అధికారంలోకొచ్చిన ప్రస్తుత అధ్యక్షుడు అలెక్సాండర్ వూచిచ్ ఆ పక్కనున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆదర్శంగా తీసుకుని రెండుసార్లు అధ్యక్షుడిగా పనిచేసి, మూడోసారికి కుదరదు గనుక ప్రధానిగా తిరిగొద్దామని ఎత్తుగడ వేశారు. కానీ తన పొరుగునున్న హంగేరీ అధ్యక్షుడు విక్టర్ ఒర్బాన్‌కు ఏమైందో గమనించుకోలేదు. తన మాదిరే ఎన్నికల సంఘం మొదలుకొని న్యాయవ్యవస్థ, మీడియా, పారిశ్రామికరంగం వరకూ అన్నిటినీ అధీనంలోకి తెచ్చుకుని తిరుగులేని అధికారం చలాయించిన ఒర్బాన్ పదహారేళ్ల అనంతరం మొన్న మే నెలలో పదవీచ్యుతుడయ్యారు. దాన్నుంచి వూచిచ్ ఏమీ నేర్చుకోలేదు సరిగదా... అవినీతి భూతాన్ని అదుపు చేద్దామన్న స్పృహ కూడా కొరవడింది. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ దేశాల్లో యువతరం హింసామార్గానికి మళ్లింది. అధికార సౌధాలపై దాడులకు దిగింది. పాలకుల్ని తరిమికొట్టింది. కానీ సెర్బియా యువతరం ఇందుకు భిన్నం. ప్రభుత్వం ఎంత రెచ్చగొట్టినా శాంతియుత మార్గాన్ని వీడలేదు. అందుకే రెండేళ్లనుంచి ఉద్యమం నిలకడగా సాగింది. దాన్ని అణిచేయటానికి వూచిచ్ చేయని ప్రయత్నమంటూ లేదు. తుపాకుల ప్రయోగం మినహా చేయాల్సిందంతా చేశారు. రాత్రి వేళల్లో అరెస్టులు, లాఠీచార్జిలు, పెప్పర్ స్ప్రే ప్రయోగాలు, ఉద్యమవేదికల్ని హఠాత్తుగా నిషేధిత ప్రాంతాలుగా ప్రకటించటం వగైరాలన్నీ ఉపయోగించారు. మాఫియా ముఠాలను రంగంలోకి దించారు. చురుగ్గా పనిచేసే నేతల్ని బెదిరించటం, దౌర్జన్యానికి దిగటం, ప్రధాన నగరాల్లో ప్రభుత్వ భవనాల దరిదాపుల్లోకొచ్చే యువకుల్ని బెదర గొట్టడం, ఇళ్లకు వెళ్లి చంపేస్తామని బెదిరించటం ఈ ముఠాల పని. ఉద్యమ నేతలను విదేశీ శక్తుల కిరాయిమనుషులుగా అనుకూల మీడియా సాగించిన ప్రచారం... ఉద్యమ కారుల బంధుమిత్ర గణం ద్వారా జనానికి చేరే సమాచారం ముందు వీగిపోయింది. విద్యార్థులు స్టూడెంట్ లిస్ట్ నేతలుగా వెలిగిపోవాలనుకోలేదు. నిజానికి 250 మంది జాబితాలో ఒక్క విద్యార్థి కూడా లేదు. రైతుల్ని, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లను, నటుల్ని, ఒపేరా గాయకుల్ని, క్రీడాకారుల్ని, వైద్యరంగ నిపుణుల్ని అభ్యర్థులుగా ఎంపిక చేసు కున్నారు. సంప్రదాయ పద్ధతుల్లో పార్టీ నెలకొల్పాలా వద్దా అని ఊగిసలాడినా చివరకు వివిధ నగరాలు, పట్టణాల్లోని కూడళ్లలో తరచు చర్చావేదికలు నిర్వహిస్తూ వచ్చారు. అక్కడే విధానాలు ఖరారయ్యేవి. ఆ విధానాలే ఇప్పుడు విజయాన్నిచ్చాయి. అయితే వూచిచ్ ఇంత త్వరగా పదవినుంచి తప్పుకుంటారని వారనుకోలేదు. బహుశా ఇదే బెల్‌గ్రేడ్‌లో 1903లో తన పేరేగల రాజుపై సైన్యం తిరుగుబాటుచేసి ఆయన్ని కిటికీ నుంచి విసిరేయడం గుర్తొచ్చి ఉండాలి. సైన్యం బలంతో అధికారానికి అంటిపెట్టుకుంటే కష్టాలు చవిచూడాల్సి వస్తుందని వూచిచ్ సరిగానే అంచనా వేసుకున్నారు. ఇంతకూ ఓడింది బ్రెజిల్‌లో మాదిరే మితవాద, జాతీయవాద పక్షమైనా... నెగ్గిందెవరో చెప్పటం అంత సులభం కాదు. వారు ఉదారవాదులనీ, అమెరికా డీప్ స్టేట్ ఏజెంట్లనీ వూచిచ్ ప్రచారం చేశారు. అటు ట్రంప్‌కు సైతం అలాంటి ఆశ ఉంది. బెల్‌గ్రేడ్‌లో ట్రంప్ టవర్‌కు వూచిచ్ అనుమతించకపోవడం ఆయనకు ఆగ్రహం కలిగించింది. కానీ స్టూడెంట్ లిస్ట్ అంత తేలిగ్గా అమెరికాను అక్కున చేర్చుకునే రకం కాదు. వారు మౌలికంగా ప్రజాస్వామికవాదులు. జాతీయవాదం తమలో ఏం తక్కువలేదని ఉద్యమ సందర్భంలో చాటారు. యూరోప్ యూనియన్(ఈయూ)లో చేరతామంటూనే సెర్బియా రష్యా వైపు మొగ్గడం ఆ సంస్థకు నచ్చలేదు. స్టూడెంట్ లిస్ట్ పార్టీకి ఈయూపై ఆసక్తే లేదు. మొత్తానికి నిలకడగా, సూత్రబద్ధంగా పోరాడి సాధించిన విజయం పాలనలో ఎన్నెన్ని మలుపులు తిరుగుతుందో వేచి చూడాలి.

డీఏ బకాయిలు.. పెన్షన్‌కు ముప్పు



కరువు భత్యం అంటే ప్రభుత్వం ఉద్యోగికి అదనంగా ఇస్తున్న డబ్బు కాదు. ధరలు పెరిగినప్పుడు వేతనం కొనుగోలు శక్తి తగ్గకుండా కొంతమేర భర్తీ చేయాల్సిన హక్కు. అందుకే డీఏ ఉత్తర్వు వచ్చిన రోజు ఉద్యోగులు దాన్ని కొత్త ప్రయోజనంగా చూడరు. తనకు రావాల్సిన డబ్బు ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తారు. ఆ ఎదురుచూపు నెలలుగా, ఏండ్లుగా సాగితే అది కేవలం నగదు కొరతగా మిగలదు. ముఖ్యంగా సీపీఎస్ ఉద్యోగికి ప్రతి ఆలస్యమూ అతని రిటైర్మెంట్ భద్రతపై కూడా ప్రభావం చూపుతుంది. ఉద్యోగం చేస్తున్న రోజుల్లో జీతం కనిపిస్తుంది. రేపటి పెన్షన్ కనిపించదు. కానీ ఆ కనిపించని భవిష్యత్తు కోసం ఈరోజే డబ్బు జమ కావాలి.

సీపీఎస్ ఉద్యోగి పరిస్థితి సున్నితమైంది. జీతం నుంచి ప్రతి నెలా చందా మినహాయించి పర్మినెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నంబర్ (పీఆర్ఏఎన్) ఖాతాలో జమ చేస్తారు. ఆ డబ్బు మార్కెట్ ఆధారిత పెట్టుబడుల్లోకి వెళ్తుంది మార్కెట్ ఎప్పుడూ ఒకేలా ఉండదు. పెరుగుతుంది, పడిపోతుంది. అందుకే సకాలంలో చందా జమ కావడం ఒక రకంగా క్రమబద్ధమైన పెట్టుబడి విధానంలా పనిచేస్తుంది. మార్కెట్ పడినప్పుడు అదే మొత్తంతో ఎక్కువ యూనిట్లు రావచ్చు. పెరిగినప్పుడు తక్కువ యూనిట్లు రావచ్చు. ఈ ఒడిదొడుకుల మధ్య క్రమంగా పెట్టుబడి కొనసాగడమే దీర్ఘకాలంలో దాని బలం. కానీ ప్రభుత్వం ఉద్యోగికి రావాల్సిన మొత్తాన్ని నెలల తరబడి ఆలస్యం చేసి, మార్కెట్ పరిస్థితులు మారిన తర్వాత జమ చేస్తే..ఆ పెట్టుబడికి దక్కాల్సిన సమయాన్ని మాత్రమే కాదు, ఆ సమయంలో లభించే అవకాశాన్ని కూడా ఉద్యోగి కోల్పోవచ్చు. ఒక చిన్న ఉదాహరణ ఈ నష్టాన్ని అర్థం చేసుకునేలా చేస్తుంది. రిటైర్మెంట్ ఖాతాలో రూ.50 వేలు సకాలంలో జమై, సగటున 8 శాతం వార్షిక రాబడి వచ్చిందని అనుకుంటే..20 ఏండ్లలో అది సుమారు రూ.2.33 లక్షలు అవుతుంది. అదే రూ.50 వేలు మూడేండ్లు ఆలస్యంగా జమైతే పెట్టుబడి కాలం 17 ఏండ్లకు తగ్గి సుమారు రూ.1.85 లక్షలే అవుతుంది. అంటే దాదాపు రూ.48 వేల తేడా. ఇది నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్‌పీఎస్)లో హామీ ఇచ్చిన రాబడి కాదు. కేవలం ప్రభావాన్ని అర్థం చేసుకోవడానికి తీసుకున్న ఉదాహరణ మాత్రమే. ఆలస్యమైన డబ్బు తర్వాత జమ చేయవచ్చు..కోల్పోయిన పెట్టుబడి సమయాన్ని మాత్రం తిరిగి జమ చేయలేం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఎన్‌పీఎస్‌పై కంప్ట్రోలర్ అండ్ ఆడిటింగ్ జనరల్ (కాగ్), చందాలు సకాలంలో జమ కాకపోవడం వల్ల పెన్షన్ పొదుపుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశాన్ని గుర్తించింది. ఉద్యోగి చందా ఆలస్యంగా పెట్టుబడిగా మారితే, ఆ మొత్తానికి దక్కాల్సిన పెట్టుబడి కాలం తగ్గుతుంది. అంటే చందా ఆలస్యం అనేది కేవలం లెక్కల్లో ఒక తేదీ మారడం కాదు.

రిటైర్మెంట్ నిధి పెరిగే అవకాశాన్నే తగ్గించడం. అందుకే చందాలు ఆలస్యమైతే ఉద్యోగికి నష్టం కలుగకుండా పరిహారం, వడ్డీ, బాధ్యుల జవాబుదారీతనం వంటి అంశాలను కేంద్ర నిబంధనలు కూడా ప్రస్తావించాయి. అయితే కరువు భత్యం (డీఏ) బకాయిల విషయంలోనూ ఇదే సూత్రాన్ని వర్తింపజేయాల్సిన అవసరం ఉన్నది. ఇక్కడే అసలు బాధ మొదలవుతుంది. ఇరవై, ముప్పై ఏండ్లు ప్రభుత్వానికి సేవ చేసిన ఉద్యోగులు రిటైర్ అయ్యే నాటికి తన జీవితానికి ఒక భరోసా ఉంటుందని ఆశిస్తారు. కానీ సీపీఎస్‌లో రిటైర్మెంట్ తర్వాత వచ్చే ఆదాయం ఎంత ఉంటుందన్నది ముందుగానే కచ్చితంగా చెప్పలేం. ఇప్పటికే కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమకు నెలకు నాలుగు, ఐదు వేల రూపాయల స్థాయిలోనే పెన్షన్ వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఒక్కరి పరిస్థితి ఒకేలా ఉండకపోయినా, ఈ అనుభవం ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతున్నది. ప్రభుత్వానికి ఇరవై, ముప్పై ఏండ్ల సేవ చేసిన తర్వాత కూడా వృద్ధాప్యంలో ఆర్థిక భద్రతపై ఇంత అనిశ్చితి ఉంటే, ఉద్యోగికి తన భవిష్యత్తుపై భరోసా ఎలా ఉంటుంది? ప్రభుత్వం కూడా ఒక విషయాన్ని గుర్తించాలి. ఆర్థిక భారం తగ్గించుకోవడానికి డీఏ బకాయిలను విడతల్లో చెల్లించడం ఒక పరిపాలనా నిర్ణయం కావచ్చు. కానీ రిటైర్మెంట్ ఖాతాకు వెళ్లాల్సిన ఉద్యోగి, ప్రభుత్వ చందాలను మాత్రం ఆ విడతల కోసం ఆపకూడదు. డీఏ బకాయి విడుదలైన వెంటనే ఉద్యోగి వాటాతోపాటు ప్రభుత్వ వాటాను కూడా పీఆర్ఏఎన్ ఖాతాలో జమ చేయాలి. ప్రతి నెలా సాధారణ చందా కూడా నిర్ణీత గడువులో జమయ్యేలా ఆటోమేటిక్ వ్యవస్థ ఉండాలి. ఉద్యో గి తన డబ్బు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదు. అతని ఖాతాలో డబ్బు ఎప్పుడు జమైందో, ఎంత జమైందో స్పష్టంగా కనిపించేలా వ్యవస్థ ఉండాలి. ఉద్యోగి భవిష్యత్తు భద్రతకు సంబంధించిన డబ్బును 'తర్వాత చూద్దాం' అనే ఖాతాలో పెట్టలేం. ఒక డీఏలోని రూ.50 వేల రిటైర్మెంట్ భాగం మూడేండ్లు ఆలస్యమైతే పైన తెలిపిన ఉదాహరణ లెక్క ప్రకారం దాని భవిష్యత్తు విలువలో దాదాపు రూ.48 వేల తేడా కనిపిస్తున్నది. ఇంకా చెల్లించాల్సిన డీఏ బకాయిలు, భవిష్యత్తులో ఆలస్యమయ్యే చందాలు కూడా ఇదే విధంగా ప్రభావితం చేస్తే.. నష్టం ఒక్క ఉద్యోగికి మాత్రమే పరిమితం కాదు. ప్రజలకు సేవ చేయాల్సిన వ్యక్తి తన ఉద్యోగం గురించి, వృద్ధాప్యం గురించి ఆందోళన పడుతూ పనిచేయాల్సిన పరిస్థితి ఏ వ్యవస్థకూ మంచిది కాదు. ఉద్యోగి భవిష్యత్తుపై నమ్మకం కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యతే. డీఏ బకాయిలను ఎప్పుడు చెల్లిస్తారనేదే కాదు..సీపీఎస్ ఉద్యోగికి రావాల్సిన మొత్తాన్ని ఎప్పుడు పీఆర్ఏఎన్ ఖాతాలో జమ చేస్తారన్నదీ ముఖ్యమే. 2030 ఏండ్లు ప్రభుత్వానికి సేవ చేసిన తర్వాత వృద్ధాప్యంలో భరోసా కోసం ఎదురుచూసే పరిస్థితి రాకూడదు. ఉద్యోగి జీవితమంతా చెల్లించిన చందాలు, రావాల్సిన బకాయిలు చివరికి అతని వృద్ధాప్యానికి అండగా నిలవాలి. డబ్బు ఆలస్యంగా ఇవ్వొచ్చు.. కానీ ఆ డబ్బు పెరగాల్సిన కాలాన్ని మళ్లీ ఇవ్వలేం.

వనపర్తిలో ఘనంగా భుజలా అనుజ్ఞారెడ్డి జన్మదిన వేడుకలు!

- బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సందడి.. యువ నాయకుడికి వెల్లువెత్తిన శుభాకాంక్షలు!

- అభిమానులు, స్నేహితులు, యువ నాయకుల సమక్షంలో జన్మదిన వేడుకలు

- బీజేపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలు

- అనుజ్ఞారెడ్డి నాయకత్వానికి అభిమానుల అభినందనలు





ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : కిషన్ మోర్చా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భుజలా అనుజ్ఞారెడ్డి జన్మదిన వేడుకలను వనపర్తి జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, ప్రజలు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా సందడి నెలకొనగా, ఆయన అభిమానులు ఆనందోత్సాహాల మధ్య తమ అభిమానం చాటుకున్నారు.భుజలా అనుజ్ఞారెడ్డి కి పుష్పగుచ్ఛాలు అందిస్తూ, శాలువాలతో సత్కరిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలిపినట్లు వేడుకల నిర్వాహకులు పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ... భుజలా అనుజ్ఞారెడ్డి రాజకీయ, సామాజిక రంగాల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజలకు సేవ చేస్తూ, యువతకు ప్రేరణగా నిలుస్తూ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు.జన్మదిన వేడుకలు అభిమానులు, పార్టీ శ్రేణులు, స్నేహితుల ఆత్మీయ కలయికతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.భుజలా అనుజ్ఞారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తడంతో వనపర్తి జిల్లాలో వేడుకల సందడి కనిపించింది...

రామంతపూర్‌లో బీజేపీలోకి భారీగా యువత చేరికలు







--- పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

--- నవంబర్ 2న అమిత్ షా మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

రామంతాపూర్, అక్టోబర్ 30 (మన మీ వార్త):

రామంతపూర్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లోకి భారీగా యువత చేరారు. గురువారం రామంతపూర్ డివిజన్ పరిధిలోని గోకులే నగర్‌లో డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ అత్యవసర కార్యవర్గ సమావేశానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నాయకత్వంలో, సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువకులు బీజేపీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడంతో స్థానిక బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది.

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

ఈ సందర్భంగా ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
నవంబర్ 2న కేంద్ర హోంమంత్రి అమిత్ షా హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'లోక్‌తంత్ర బచావో -- అరాచకత హటావో' మహా పాదయాత్రను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.
అలాగే మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలనే డిమాండ్‌తో చేపట్టిన 'జవహర్‌నగర్ జన సంకల్ప యాత్ర' ముగింపు సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పలువురు నాయకులు, కార్యకర్తల హాజరు

ఈ సమావేశంలో హబ్సిగూడ మాజీ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతపూర్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు, మాజీ కౌన్సిలర్లు చింతోజు శ్రీనివాసాచారి, బొడ్డుపల్లి శ్రీనివాస్, తిండేరు హనుమంతరావు, బీజేపీ సీనియర్ నాయకులు బుర్ర రాజేశ్వరరావు, ముత్తినేని జగదీష్, తాళ్ల బాలకృష్ణ గౌడ్, కొంపెల్లి ఉపేందర్, ఇటికల వెంకటేష్, కామేష్, శాగా రవి, చంద్రమౌళి, సంజయ్ పటేల్, సంకూరి కుమారస్వామి, ఊరే నాగేష్ గుప్తా, వి. సురేష్, మాసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెంటమ్ శైలేందర్, అంజయ్య పటేల్, నాసు సతీష్, వై. హేమంత్, గోసుల మధు, వేముల తిరుపతయ్య, వెంపటి రామ్ రాజ్, సోమ శ్రీనివాస్ గుప్తా, రజనీకర్ తదితరులు పాల్గొన్నారు.
అలాగే శివ, గోరే బాయ్, బొడ్డుపల్లి బాలరాజ్, అశోక్ ముదిరాజ్, మిట్టు అనిల్, దేవా, వెంకటేష్, వినీత్, గౌతమ్, ప్రణీత్, ప్రీతం, మహిళా నాయకురాళ్లు అంబటి భాగ్యలక్ష్మి, తాళ్ల మంగ గౌడ్, ఉమాదేవి, కీర్తి ముదిరాజ్, నాసు కీర్తి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేపై అదనపు కలెక్టర్ ఫోకస్!

- జమ్మాపూర్, బండపల్లిలో క్షేత్రస్థాయిలో పరిశీలన

- రీసర్వే పనులు పారదర్శకంగా చేపట్టాలి

- భూముల హద్దుల గుర్తింపులో తప్పులకు తావివ్వొద్దు

- రైతుల సమక్షంలోనే సర్వే పూర్తి చేయాలి

- నిర్ణీత గడువులో నాణ్యతతో పనులు ముగించాలి







ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లాన్యూస్ : వనపర్తి జిల్లా పానగల్ మండలంలోని జమ్మాపూర్, బండపల్లి గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీసర్వే పనులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.

రీసర్వేలో పారదర్శకతే కీలకం...

భూముల రీసర్వే ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు. భూముల హద్దులను కచ్చితంగా గుర్తించాలని, సర్వే వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

రైతుల సమక్షంలోనే సర్వే...

రీసర్వేకు సంబంధించి రైతులకు ముందస్తు సమాచారం అందించాలని, వారి సమక్షంలోనే సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూముల వివరాల నమోదు, హద్దుల గుర్తింపులో కచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

గడువులోగా నాణ్యమైన పనులు పూర్తి చేయాలి...

రీసర్వే పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సర్వేయర్లకు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి, సర్వే ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఈ పరిశీలనలో మండల తహసీల్దార్, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు...

ధర్మారావుపేట శివాలయం, రామాలయ అభివృద్ధి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఖానాపురం అక్టోబర్ 30(మల్లేష్ మీవార్త ప్రతినిధి) :



ఖానాపురం మండలం ధర్మారావుపేట గ్రామంలోని శివాలయం, రామాలయం దేవాలయాల అభివృద్ధి కోసం గ్రామస్తులందరి సహకారంతో, అందరి సమక్షంలో నూతన ఆలయ అభివృద్ధి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గ వివరాలుఇలా ఉన్నాయి.ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గోనె రవీందర్ ,ఉపాధ్యక్షులు లింగ బత్తుల యాక సాయన్న , ప్రధాన కార్యదర్శి చెంచల లక్ష్మీనారాయణ , సహాయ కార్యదర్శి జినుకల అశోక్ ,కోశాధికారి: కర్రె రమేష్ ,గౌరవ అధ్యక్షులు: మాద్రాజు వెంకన్న (సర్పంచ్) గౌరవ సభ్యులు: వల్లే శ్రీనివాస్ (సొసైటీ చైర్మన్) కొనుకటి రాజు (ఉప సర్పంచ్)ముఖ్య కార్యవర్గ సభ్యులు: చెట్టే కుమారస్వామి , కొండ వెంకటేశ్వర్లు, ధరంశోతు బాలు,పడకంటి జలేంద్రా చారి , పెరుమాండ్ల సత్యం,బుద్దె తిరుపతి , కేళ్లపు శంకరయ్య, అలువాల మదన్ కుమార్ ,ఇంతలా సోమ నరసయ్య , కోదాటి వెంకటేశ్వరరావు,జంగిలి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు గోనె రవీందర్ మాట్లాడుతూ.. గ్రామస్తులు తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఆలయంలో ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి పనులను గ్రామస్తుల సహకారంతో పూర్తి చేయిస్తానని, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా దేవాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. గ్రామస్తుల ఐక్యతతో ఆలయాల అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేస్తుందని ఈ సందర్భంగా పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన కమిటీకి ఆలయ అర్చకులు అన్వేష్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

పనిచేయని సహకార సంఘం రద్దుకు చర్యలు!

- సభ్యులకు 15 రోజుల గడువు.. అభ్యంతరాలుంటే అధికారులను సంప్రదించండి

- సహకార సంఘాల చట్టం--1964 ప్రకారం చర్యలు

- వనపర్తి రైతు సాంకేతిక వ్యవసాయ సహకార సంఘం రిజిస్ట్రేషన్ రద్దుకు ప్రతిపాదన

- సభ్యుల అభ్యంతరాల స్వీకరణకు అవకాశం

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి జిల్లాలో పనిచేయని రైతు సాంకేతిక వ్యవసాయ సహకార సంఘం రద్దుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. సహకార సంఘాల చట్టం--1964 నిబంధనల ప్రకారం వనపర్తిలోని రైతు సాంకేతిక వ్యవసాయ సహకార సంఘం రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు.రిజిస్ట్రేషన్ నంబర్ 866/2019, తేదీ 23-09-2019 కలిగిన ఈ సంఘం రద్దు ప్రక్రియలో భాగంగా సభ్యుల నుంచి అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు సంఘం లిక్విడేటర్, సీనియర్ ఇన్‌స్పెక్టర్/ఆడిటర్ శ్రీమతి షి. యశోదీ, జిల్లా సహకార అధికారి కార్యాలయం, వనపర్తి తరఫున ప్రకటన విడుదల చేశారు. సంఘ సభ్యులకు ఈ ప్రతిపాదనపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రకటన వెలువడిన తేదీ నుంచి 15 రోజుల్లోగా వనపర్తిలోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో సంప్రదించి తమ అభ్యంతరాలను తెలియజేయాలని సూచించారు. సంఘ రద్దుపై అభ్యంతరాలుంటే సభ్యులు నిర్ణీత గడువులోగా అధికారులను సంప్రదించాలని అధికారులు కోరారు....

ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



చిట్యాల. అక్టోబర్ 30 మీవార్త

తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఎంఎస్ జేఏసీ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. శుక్రవారం రోజున చిట్యాల మండలంలోని మోడల్ స్కూలు ఉపాధ్యాయులు ఎంఎస్ జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో స్కూల్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టి ఉపాధ్యాయుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ..ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కోరారు.దీనికి సంబంధించిన వివరాలు . 0 1 0 స్కూల్స్ విలీనం ప్రమోషన్స్ రిక్రూట్మెంట్ కొత్త నియామకాలు సిపిఎస్ అమౌంట్ సెటిల్మెంట్ డబ్బు పరిష్కారం డి ఎ బకాయిల చెల్లింపు టీజీటీల నోషనల్ సర్వీస్ హెల్త్ కార్డులు హవర్లీ బేస్ ఉపాధ్యాయుల వేతనాల పెంపు. ఒకేషనల్ ట్రైనర్లకు మినిమం టైం స్కేల్, సకాలంలో వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మానవాళి మనుగడకు మొక్కలే ప్రాణాధారం
- ప్రిన్సిపాల్ డాక్టర్ రౌత్ అజయ్ కుమార్

వేలేరు అక్టోబర్ 30(మల్లేష్ మీ వార్త ప్రతినిధి) :



మానవాళి మనుగడకు మొక్కలే ప్రాణాధారమని పీఎం శ్రీ తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, కళాశాల వేలేరు ప్రిన్సిపాల్ డాక్టర్ రౌత్ అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం విద్యార్థి పాలడుగుల నాని జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు మానవాళికి ప్రాణవాయువును అందిస్తాయని తెలిపారు. చెట్లు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి, భూమిపై ఉష్ణోగ్రతలను నియంత్రించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. చెట్ల పెంపకం వర్షపాతం పెరగడానికి, భూగర్భ జలాల సంరక్షణకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏటీపీ స్వజని, ఉపాధ్యాయులు వక్కల రాజశేఖర్, కిరణ్, ప్రభాకర్, సుమలత, నాగజ్యోతి, విద్యార్థి తల్లిదండ్రులు సావిత్రి, నాగరాజు, నాని, పునీత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం.
-డిప్యూటీ తాసిల్దార్ బషీర్ హుస్సేన్

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (30):



మండల పరిధిలోని పిలుట్ల గ్రామంలో శుక్రవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు కుల వివక్ష, అంటరానితనం, పౌరుల హక్కులు,చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో కులమత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమానత్వ భావనతో మెలగాలని అధికారులు సూచించారు. అంటరానితనం పాటించడం చట్టరీత్యా నేరమని,ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. కుల వివక్షకు తావులేకుండా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బషీర్ హుస్సేన్, ఎస్సై మధుకర్ రెడ్డి,ఆర్ఐ నిరంజన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా కార్యదర్శిగా
శ్రీకాంత్ గోరిగె నియామకం

- పార్టీ బలోపేతానికి, యువతను చేరువ చేసేందుకు కృషి చేస్తా: శ్రీకాంత్ గోరిగె





ఉప్పల్, అక్టోబర్ 30 (మన మీ వార్త):

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) మెట్చల్--మల్కాజిగిరి అర్బన్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన శ్రీకాంత్ గోరిగె తనకు ఈ బాధ్యత అప్పగించిన పార్టీ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్, బీజేపీ మెట్చల్--మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోరిగె కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఆత్మకూరి శ్రీనాథ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహంకాళి లక్ష్మణ్, ఉప్పల్ అసెంబ్లీ నాయకుడు రావుల బాలకృష్ణ గౌడ్, రెడ్డిగారి దేవేందర్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు యువతను బీజేపీకి మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తానని శ్రీకాంత్ గోరిగె తెలిపారు. యువతలో పార్టీ పట్ల ఆసక్తిని పెంపొందిస్తూ, సంస్థాగతంగా బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

23వ వార్డులో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి!

- డ్రైడే కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ అవగాహన

- దోమల నివారణకు బ్లీచింగ్ పౌడర్ చల్లింపు

- నీటిని నిల్వ ఉంచొద్దు - పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

- ప్రజారోగ్య పరిరక్షణకు సమష్టి కృషి

- కార్యక్రమంలో వార్డు సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్ల భాగస్వామ్యం





ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి పట్టణంలోని 23వ వార్డులో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో భాగంగా వార్డు కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించారు. వార్డులో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించారు.

దోమల నివారణే లక్ష్యంగా అవగాహన...

వార్డులోని ఇళ్ల పరిసరాలను పరిశీలిస్తూ నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. కుండీలు, పాత టైర్లు, ఖాళీ పాత్రలు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని వివరించారు. అవసరమైన ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిశుభ్రత చర్యలు చేపట్టారు.

ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి...

ఈ సందర్భంగా కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తూ ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం...

ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, ఆశా కార్యకర్తలు, ఆర్‌పీలు (రిసోర్స్ పర్సన్లు), అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.పరిశుభ్రమైన వార్డు ఆరోగ్యకరమైన ప్రజలు అనే లక్ష్యంతో ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ పలుస శ్రీకర్ గౌడ్ (చింటూ) పిలుపునిచ్చారు....

వెంకట్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్
ఎన్నికలకు ప్రత్యేక కమిటీ నియామకం

--- పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు

--- ఇంటింటి సర్వే ద్వారా అర్హులైన కాలనీ యజమానులకు ఓటు హక్కు

వెంకట్ రెడ్డి నగర్, అక్టోబర్ 30 (మన మీ వార్త):

వెంకట్ రెడ్డి నగర్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఎలక్షన్ కమిటీని నియమించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పూర్తి బాధ్యతలను ప్రత్యేక కమిటీకి అప్పగించినట్లు ఆయన వెల్లడించారు.
ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితా రూపకల్పన ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ కమిటీ సభ్యులు కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానుల వివరాలను సేకరించనున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా సర్వే నిర్వహించి, ఓటర్ల జాబితాను రూపొందించనున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి సర్వే, ఓటర్ల జాబితా తయారీ, పోలింగ్ నిర్వహణ, ఫలితాల ప్రకటన వరకు కమిటీ పూర్తి బాధ్యతలు నిర్వర్తించనుంది.

----ఎన్నికల్లో పోటీకి కమిటీ సభ్యులు అనర్హులు

ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించేందుకు ఎలక్షన్ కమిటీలో నియమితులైన సభ్యులు రాబోయే వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎలాంటి పదవికి పోటీ చేయడానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడి, నూతన అధ్యక్షుడు, కార్యవర్గం ఎన్నికయ్యే వరకు ప్రస్తుత అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ కొనసాగుతారని తెలిపారు.

----త్వరలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన

ఎన్నికల నిర్వహణ విధానం, నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనలు, ఇతర ఎన్నికల విధివిధానాలతో పాటు పూర్తి షెడ్యూల్‌ను ఎలక్షన్ కమిటీ త్వరలోనే కాలనీ ప్రజలకు ప్రకటించనుంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కాలనీవాసులందరూ కమిటీకి సహకరించాలని, ఇంటింటి సర్వేలో పాల్గొని సరైన వివరాలు అందించాలని అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం సాయి కిరణ్ కోరారు.

-----ఎలక్షన్ కమిటీ సభ్యులు వీరే

ఎలక్షన్ కమిటీ సభ్యులుగా పి. బుచ్చిరెడ్డి, బిల్లకంటి యాదయ్య, లక్ష్మణ్ ప్రసాద్ శర్మ, సోమశేఖర్ గౌడ్, నాగుల కనకయ్య, బాణాల నారాయణ, దూకిడి నాగేశ్వర్ రావు, పెంటం రమేష్, గోడిశాల నరేష్ గౌడ్, ఆవుల సుధాకర్, కానుకంటి రాము గౌడ్, శంకర్ చారి, తోట శ్రీనివాస్, సుధగాని మల్లేష్ గౌడ్, మద్దికుంట శ్రీనివాసులు, రంగనాథ్, ప్రసాద్, పూజారి శశి, దివిటి శ్రీకాంత్, గుడుగుంట్ల మల్లేష్ నియమితులయ్యారు.

ఢిల్లీ బహిరంగ సభకు
బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



ఖానాపురం అక్టోబర్ 30 (మల్లేష్ వార్త ప్రతినిధి) :

ఢిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నర్సంపేట ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీఎస్ చైర్మన్ వల్లే శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ సింగ్ లాల్, మోడెం ఎల్లాగౌడ్, వేణుగోపాలరావు, పూల్ సింగ్, నూనావత్ మోహన్ నాయక్, భైరబోయిన సురేష్ యాదవ్, జలేంద్ర చారి, కొనుకటి మహేష్, నాంచారి కుమారస్వామి యాదవ్, కొత్తూరు, రంగాపురం సర్పంచ్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఢిల్లీకి బయలుదేరారు.

రేగొండ మండలం కరువు మండలంగా ప్రకటించాలి

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి డిమాండ్

అక్టోబర్ 30,10,20262 పరకాల ప్రతినిధి మన మీ వార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా: రేగొండ మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈరోజు ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రేగొండ మండలంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేసినప్పటికీ, ప్రస్తుతం పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేక ఆందోళన చెందుతున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంటల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని అంచనా వేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే గారు రేగొండ మండలంలోని రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టపరిహారం అందించడంతో పాటు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. రేగొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే వరకు రైతుల పక్షాన బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని దాసరి తిరుపతిరెడ్డి తెలిపారు.

ఉప్పల్ బాగాయత్‌లో హెచ్‌పీ గ్యాస్
గోదాం కార్యకలాపాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

- భారీ లారీల లోడింగ్, అన్‌లోడింగ్ శబ్దాలతో సతమతమవుతున్న స్థానికులు

- రెండేళ్లుగా ఫిర్యాదులు చేస్తున్నా స్పందించని అధికారులు!

- డిప్యూటీ కమిషనర్ కార్యాలయం, కలెక్టరేట్ ప్రజావాణిలోనూ ఫిర్యాదులు

- ప్రజల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.. అయినా పరిష్కారం శూన్యం



ఉప్పల్ బాగాయత్, అక్టోబర్ 30 (మన మీ వార్త):

ఉప్పల్ బాగాయత్ ప్రాంతంలోని హెచ్‌పీ గ్యాస్ గోదాం కార్యకలాపాలు స్థానిక నివాసితులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ గోదాం వద్దకు నిత్యం భారీ లారీలు వచ్చి వెళ్లడం, వాటి ద్వారా సరుకులను లోడింగ్, అన్‌లోడింగ్ చేసే సమయంలో పెద్ద ఎత్తున శబ్దాలు రావడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. గత రెండేళ్లుగా ఈ సమస్యను అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం లభించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- రెండేళ్లుగా ఫిర్యాదులు.. అయినా పట్టించుకోని అధికారులు!

బాగాయత్ ప్రాంతంలో హెచ్‌పీ గ్యాస్ గోదాం కార్యకలాపాల కారణంగా ఏర్పడుతున్న శబ్ద కాలుష్యంతో స్థానికులు ప్రశాంతంగా ఉండలేకపోతున్నారని కాలనీవాసులు పేర్కొంటున్నారు. భారీ లారీల రాకపోకలు, నిరంతరం జరిగే లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఈ సమస్యపై గత రెండేళ్లుగా పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు.

- డిప్యూటీ కమిషనర్ కార్యాలయం నుంచి కలెక్టరేట్ -ప్రజావాణి వరకు..

సమస్య పరిష్కారం కోసం బాగాయత్ వాసులు పలుమార్లు జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలోనూ ఫిర్యాదులు సమర్పించినట్లు తెలిపారు. అయినప్పటికీ తమ సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో స్థానికులు నిరాశకు గురవుతున్నారు. ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

- ప్రజలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

బాగాయత్ వాసుల ఇబ్బందులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పందించి, స్థానికులకు అండగా నిలిచారని కాలనీవాసులు తెలిపారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేసినట్లు పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి స్థాయిలో సమస్య అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ, ఇప్పటివరకు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- శాశ్వత పరిష్కారం చూపాలని బాగాయత్ వాసుల డిమాండ్

ప్రజల నివాస ప్రాంతంలో ఇలాంటి కార్యకలాపాల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు తక్షణమే గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు. హెచ్‌పీ గ్యాస్ గోదాం వద్ద జరుగుతున్న లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాల వల్ల ఏర్పడుతున్న శబ్ద సమస్యను పరిశీలించి, నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని, స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రెండేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు ఇప్పటికైనా అధికారులు ముగింపు పలికి, బాగాయత్ నివాసితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సాలెగూడ లో కుంరం భీం 86వ వర్ధంతి వేడుకలు

కాసిపేట, అక్టోబర్ 30: (మన మీ వార్త మండల ప్రతినిధి)

ఆదివాసీల హక్కుల సాధన కోసం పోరాడి, తన ప్రాణాలను అర్పించిన ఆదివాసీ వీరుడు కుంరం భీం 86వ వర్ధంతి వేడుకలను నవంబర్ 1వ తేదీ ఆదివారం కాసిపేట మండలంలోని సాలెగూడ గ్రామంలో నిర్వహించనున్నట్లు ఆదివాసీ యూత్, సాలెగూడ గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా భీం చిత్రపటానికి నివాళులర్పించి, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాసిపేట మండలంలోని వివిధ గ్రామాల ఆదివాసీ ప్రజలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

నర్సింగ్ పల్లి గుట్టల్లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి..

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



- నర్సింగ్ పల్లి శివారు గుట్టల్లో అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ మేరకు మోపాల్ పోలీసులు వివరాలు వెల్లడించారు.

నర్సింగ్ పల్లిలోని గంగమ్మ గుడి వెనక..

మోపాల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగ్‌పల్లి గ్రామంలో గంగమ్మ గుడి వెనుక ఉన్న గుట్టపై షేక్ రాజీ సాబ్ (51) అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. మృతుడు 29న ఉదయం పేలాలు అమ్మేందుకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. 30వ తేదీన ఉదయం 8:45 గంటలకు నర్సింగ్‌పల్లి గ్రామ శివారులోని గుట్టపై ఒక వ్యక్తి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. మృతుడి ముఖం, తలపై గాయాలు ఉండటంతో పాటు, అతని వద్ద ఉన్న డబ్బులు కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు అందిన ఫిర్యాదు ఆధారంగా మోపాల్ పోలీసులు కేసు నమోదు చేసి, మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

రక్తదానం చేసిన మల్కేపల్లి ఉపసర్పంచ్ జంజిరాల సందీప్

కాసిపేట, అక్టోబర్ 30: (మన మీ వార్త మండల ప్రతినిధి)



పోలీసు అమరవీరుల సంస్మరణార్థం మందమర్రి ఉపవిభాగ పోలీసుల ఆధ్వర్యంలో మందమర్రి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మల్కేపల్లి గ్రామ ఉపసర్పంచ్, కాసిపేట మండల ఫోరం కోశాధికారి జంజిరాల సందీప్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.మల్కేపల్లి సర్పంచ్ కొట్నాక రఘుపతి సూచనల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో పలువురు యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాతలకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పోలీసుల ఆధ్వర్యంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సల్లూరి శ్రీను, జంజిరాల దిలీప్, షేక్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

దండారి దర్బార్ కరపత్రాలు విడుదల



కాసిపేట, అక్టోబర్ 30: (మన మీ వార్త మండల ప్రతినిధి)

కాసిపేట మండలంలోని దేవాపూర్ సల్పలవాగు వద్ద నవంబర్ 4న నిర్వహించనున్న దండారి దర్బార్ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందం చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కాపాడుతూ, గిరిజన ఐక్యతను చాటిచెప్పేలా దండారి దర్బార్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్ సర్పంచ్ రాయి సిడం రాందాస్, తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు ఆడ జంగు, పెంద్రం హన్మంతు, తుడుం దెబ్బ ప్రధాన కార్యదర్శి కనకరాజు, కుంరం జనార్ధన్, రాయి సెంటర్ సర్ మేడి సిడం గణపతి, రాయి సెంటర్ గీతాదర్ ఆత్రం జంగు, తుడుం దెబ్బ మండల గౌరవాధ్యక్షుడు పల్లె చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ మడావి వెంకటేశ్, తాటిగూడ సర్పంచ్ ఆత్రం మహేశ్, తుడుం దెబ్బ మండల ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ఇటుకలతో మహిళపై దాడి.. కేసు నమోదు

-వాకిట్లో చల్లిన విషయమై ఘర్షణ

శివ్వంపేట: మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (30):

ఇంటి ముందు నీళ్లు చల్లడంతో పక్కింటి వద్ద నీళ్లు నిలిచాయన్న కారణంతో ఓ మహిళను అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా, ఇటుకలతో దాడికి పాల్పడిన ఘటన మండల పరిధిలోని దొంతి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దొంతి గ్రామానికి చెందిన వడ్ల వీరమణి శుక్రవారం ఉదయం తన ఇంటి ముందు నీళ్లు చల్లింది. దీంతో ఎదురుగా ఉన్న ఇల్లుగోత్రాల నాగమణి ఇంటి పక్కన నీళ్లు నిలిచాయంటూ వీరమణిని నాగమణి దుర్భాషలాడింది.ఈ విషయాన్ని వీరమణి రాత్రి ఇంటికి వచ్చిన తన కుమారుడు బాలకృష్ణకు తెలిపింది.దీంతో నాగమణి కుమారుడు రాజు తమ గురించి ఇతరులకు ఎందుకు చెబుతున్నావంటూ వీరమణితో వాగ్వాదానికి దిగాడు.అనంతరం అసభ్య పదజాలంతో దూషిస్తూ చెంపలపై చేతులతో కొట్టాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. అంతేకాకుండా తనను ఉద్దేశించి అసభ్యకరమైన సైగలు చేస్తూ ఇటుకలు విసరడంతో అడ్డువచ్చిన తన కుమారుడు బ్రహ్మచారి చేతికి గాయాలయ్యాయని, తన భర్త భాగయ్య ను బయటకు వెళ్తున్న సమయంలోనూ దుర్భాషలాడారని వీరమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది.బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగమణి, రాజులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

జవహర్ నగర్ డివిజన్-3 బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడిగా పాలాస అశోక్ కుమార్ నియామకం

- నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి





జవహర్ నగర్, అక్టోబర్ 30 : (వార్త ప్రతినిధి)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, జవహర్ నగర్ డివిజన్ - 3 కు చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా పొలాస అశోక్ కుమార్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు.

గురువారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ నియామకం జరిగింది. పార్టీ శ్రేణులందరి అంగీకారంతో, ఏకగ్రీవంగా అశోక్ కుమార్ ను యూత్ అధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. అనంతరం మల్లారెడ్డి చేతుల మీదుగా నూతన అధ్యక్షుడికి నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ మేకల కావ్య, డివిజన్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్ పల్లపు రవి



హాజరయ్యారు. వారితో పాటు పార్టీ నాయకులు సింగన్న బాలరాజ్, సిద్దులు, పొలాస సాయి కుమార్, బండి నవీన్, కృష్ణ యాదవ్, పల్లపు ప్రశాంత్, రాజు, అజీం, రవి మహిళా విభాగం నుంచి మల్లమ్మ, యాకమ్మ, యదాలక్ష్మి, కళావతి, లక్ష్మి, విమల, మహేశ్వరి, ధనలక్ష్మి పెద్ద ఎత్తున హాజరై నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

అశోక్ కుమార్ స్పందన: ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన యూత్ అధ్యక్షుడు పొలాస అశోక్ కుమార్ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. డివిజన్ లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, యువతను పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ వైపు ఆకర్షించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. తనకు అవకాశం కల్పించిన మాజీ మంత్రి మల్లారెడ్డికి మరియు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కన్వీనర్ గా శాగంటి వెంకటేష్ నియామకం

- రజకుల ఎస్సీ అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారు? - గోపి రజక ప్రశ్న
- ఇందిరమ్మ స్ఫూర్తితో రజకులకు న్యాయం చేయాలి
- శాగంటి వెంకటేష్ డిమాండ్

జవహర్ నగర్, మేడ్చల్ జిల్లా, అక్టోబర్ 30:(వార్త ప్రతినిధి)





భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తయినా రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజకుల జీవితాల్లో ఆశించిన స్థాయిలో మార్పు రాలేదని, ఇందుకు గత, ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ లో మేడ్చల్ జిల్లా కమిటీ విస్తరణ మరియు నూతన నియామకాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కన్వీనర్ గా శాగంటి వెంకటేష్ ను ఏకగ్రీవంగా నియమిస్తూ రాష్ట్ర కమిటీ నిర్ణయం తీసుకుంది.

ఈ సందర్భంగా గోపి రజక మాట్లాడుతూ... రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే అంశంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గతంలో అసెంబ్లీలో స్వయంగా ప్రస్తావించారని గుర్తుచేశారు. 2016 డిసెంబర్ 26న కోడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని అప్పటి ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా ప్రశ్నించిన రేవంత్ రెడ్డి, నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ అదే అంశంపై ఎందుకు మౌనం వహిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ బాటలో న్యాయం చేయాలి:

నూతన రాష్ట్ర కన్వీనర్ శాగంటి వెంకటేష్ మాట్లాడుతూ, 56/1984 ఆర్డినెన్స్ ద్వారా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో రజకుల ఎస్సీ హోదా అంశంపై కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. అవగాహన లోపం వల్ల కొన్ని రాష్ట్రాల్లో రజకులు ఓబీసీ వర్గంలోనే ఉండిపోయారని తెలిపారు.

ఇందిరా గాంధీ స్ఫూర్తితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి, రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే అంశంపై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు. కేంద్రంపై రాజకీయంగా, చట్టపరంగా ఒత్తిడి తీసుకువచ్చి రజకుల చిరకాల డిమాండ్ ను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు.

రజకుల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధికి ఎస్సీ హోదా ఎంతో కీలకమని, ఈ అంశాన్ని ఇకపై వాయిదా వేయకుండా తక్షణమే నిర్ణయం తీసుకోవాలని గోపి రజక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కొత్త నియామకాలు:

మేడ్చల్ జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షులుగా మైలారం ఉపేందర్, జిల్లా ముఖ్య సలహాదారులుగా చిట్యాల సత్తయ్య, కాప్రా మండల సంయుక్త కార్యదర్శిగా పూజారి రామన్న నియమితులయ్యారు.

హాజరైన ప్రముఖులు:

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు బసవరాజ్, రాష్ట్ర మీడియా యూత్ సెక్రెటరీ రాపర్తి అజయ్, మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షుడు పోలాస సాయి కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి పోలాస అశోక్, కాప్రా మండల అధ్యక్షులు పోలస కిరణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఓరుగంటి చంద్రమౌళి, సిహెచ్ సత్తయ్య, ఇ.రాజు, వడ్లకొండ దుర్గయ్య, శోభన్, ఎదునూరి రాజు, సింగారం నరసింహ, మైలారం ఎల్లమ్మ, నరసమ్మ, బుచ్చమ్మ, కోమల, లాస్య, రజక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీక స్మార్ట్ రేషన్ కార్డులు.

మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి అక్టోబర్ 30





జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8,9,10,11 వార్డులకు సంబంధించిన ప్రజలకు మోత్కులగూడెం లోని రేషన్ షాప్ వద్ద ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు - బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ; ఈ స్మార్ట్ రేషన్ కార్డులు పేదవారి ఆత్మగౌరవానికి ప్రతీకలని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8, 9, 10, 11 వార్డులకు చెందిన లబ్ధిదారులకు మోత్కులగూడెంలోని రేషన్ షాపు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ప్రజలను ఉద్దేశించి, శాసనసభ ఎన్నికల సమయంలో హస్తం గుర్తుకు ఓటు వేస్తే పేదల బతుకుల్లో మార్పు తీసుకొస్తామని రాహుల్ గాంధీ నేతృత్వంలో, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం పేదల ఆకలి హక్కును గౌరవిస్తోందని కొనియాడారు. గత పదేళ్ల పాలనలో రేషన్ కార్డుల విషయంలో పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వివాహమైన కొత్త జంటలు, పుట్టిన చిన్నారుల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చుకోవడానికి కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడని అన్నారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించడంలో గత పాలకులు నిర్లక్ష్యం ప్రదర్శించారని ఆరోపించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో పాలనను చూపిస్తోందని తెలిపారు. నేడు పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు కేవలం రేషన్ సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, పేదల ఆత్మగౌరవానికి గుర్తింపుగా నిలుస్తాయని అన్నారు. తొమ్మిది రకాల భద్రతా లక్షణాలతో, అవినీతికి, దళారుల దోపిడీకి తావులేకుండా ఆధునిక డిజిటల్ సాంకేతికతతో ఈ కార్డులను ప్రభుత్వం అందిస్తోందని వివరించారు.గత ప్రభుత్వ హయాంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడంతో వాటిని వినియోగించుకోలేక కొందరు ఇతర అవసరాలకు మళ్లించిన పరిస్థితులు ఉండేవని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన సన్నబియ్యం తినాలనే లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం సరఫరానే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు, మద్దతు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8, 9, 10, 11 వార్డులకు చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పొనగంటి.విష్ణు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొనగంటి రవీందర్, జమ్మికుంట మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం అశోక్, రాజ కొమురయ్య, యేబుషి ఓదెలు, ఉడుగుల మల్లయ్య, కట్ట దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

సంగెం కాలువలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



ఖానాపురం అక్టోబర్ 30(మీ వార్త ప్రతినిధి) : ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన మంచే బాలరాజు (40) సంగెం కాలువలో పడి అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య మంచే సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ. గుగులోత్ రామ్మోహన్ తెలిపారు. మృతుడు బాలరాజుకు భార్య సునీతతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది.

ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధుల ఖర్చుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రటరీ బత్తిని శ్రీనివాస్ గౌడ్

నర్సంపేట, అక్టోబర్ 30 (మీవార్త ప్రతినిధి) :

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను ఏయే పథకాల ద్వారా ఎంత ఖర్చు చేశారో ప్రజలకు వెల్లడించాలని, ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా జనరల్ సెక్రటరీ, బీసీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

2023 ఆగస్టు 26న చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లోని 12 సూత్రాలను అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతవరకు అమలు చేశారో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు.

ఎస్సీ సంక్షేమం కోసం 2024లో రూ.33,124 కోట్లు, 2025లో రూ.40,232 కోట్లు, 2026లో రూ.11,784 కోట్లు కలిపి మొత్తం రూ.85,140 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్టీ సంక్షేమం కోసం 2024లో రూ.17,056 కోట్లు, 2025లో రూ.17,169 కోట్లు, 2026లో రూ.7,937 కోట్లు కలిపి మొత్తం రూ.42,162 కోట్లు కేటాయించారని తెలిపారు. ఈ నిధులను ఏయే సంక్షేమ కార్యక్రమాలకు వినియోగించారో పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.



ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో భాగంగా ఆయా వర్గాల పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, పదో తరగతి ఉత్తీర్ణులైన వారికి రూ.10 వేలు, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన వారికి రూ.15 వేలు, డిగ్రీ పూర్తి చేసిన వారికి రూ.25 వేలు, పీజీ పూర్తి చేసిన వారికి రూ.లక్ష, ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన వారికి రూ.5 లక్షల ప్రోత్సాహకాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. చదువుకున్న యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని కూడా ప్రకటించిందని, ఈ హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆర్థికంగా ప్రోత్సహిస్తామని ఇచ్చిన హామీని కూడా నెరవేర్చాలని అన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఉచిత ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ప్రకటించారని, ఇప్పటివరకు ఎంతమందికి ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేశారు, ఇంకా ఎంతమందికి ఇవ్వాల్సి ఉంది, ఎప్పటిలోగా అందిస్తారో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించడం మాత్రమే కాకుండా, అవి అర్హులైన పేద కుటుంబాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత కరువు పరిస్థితుల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఉపాధి కోసం వలస వెళ్లకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, అర్హులైన నిరుపేద కుటుంబాలను అంత్యోదయ కార్డుల పరిధిలోకి తీసుకువచ్చి కుటుంబ పోషణకు అవసరమైన నిత్యావసర సరుకులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లో ప్రకటించిన 12 సూత్రాలను అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధుల ఖర్చుపై సమగ్ర శ్వేతపత్రం విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున బత్తిని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

బాల్య మిత్రునికి శాలువాతో సత్కరించిన డీలర్ మనోహర్ రావు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు

అక్టోబర్ 30,10,2026
పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికలపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) చైర్మన్‌గా నియమితులైన మా బాల్య మిత్రుడు అగితే లింగయ్య ఈరోజు నిరుకుల గ్రామంలో మేమందరం బాల్య మిత్రులం కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఒక బీసీ బిడ్డగా, కాంగ్రెస్ పార్టీ గుర్తింపుతో, పెంచికలపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సేవలందించిన మా మిత్రుడు అగితే లింగయ్య , ఆయన సేవలను గుర్తించి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌గా నామినేటెడ్ పదవిని కల్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి మా బాల్య మిత్రులందరి తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.



మా మిత్రునికి ఈ పదవి దక్కడం మాకందరికీ ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని, మంచి పేరు సంపాదించాలని ఆ భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము.

మా బాల్య మిత్రుడు అగితే లింగయ్య మరోసారి హృదయపూర్వక శుభాభినందనలు. మనోహర్ రావు డీలర్: ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల్య మిత్రులు

ఈ సన్మాన కార్యక్రమంలో బలేరావు మనోహర్ రావు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బొమ్మగాని రమేష్ గౌడ్, పైడిపల్లి రణప్రతాప్ గౌడ్, పెరుమల రమేష్ గౌడ్ తదితర బాల్య మిత్రులమందరం పాల్గొని, మా ప్రియ మిత్రుడు అగితే లింగయ్య గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

మా బాల్య మిత్రునికి ఈ పదవి రావడం మాకందరికీ ఎంతో సంతోషకరమైన విషయం. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. మా బాల్య మిత్రులందరి తరఫున హృదయపూర్వక శుభాభినందనలు.

రూ. 31 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- బజరంగ్ కాలనీ, అంబేద్కర్ నగర్ లో యూజీడీ, సీసీ రోడ్ పనులు ప్రారంభం

జవహర్ నగర్, అక్టోబర్ 30 (వార్త ప్రతినిధి)

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బజరంగ్ కాలనీ మరియు అంబేద్కర్ నగర్ కాలనీలలో రూ. 31 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు సీసీ రోడ్ నిర్మాణ పనులకు గురువారం ఘనంగా శంకుస్థాపన చేశారు.

మాజీ మేయర్, జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై పనులను లాంఛనంగా ప్రారంభించారు. వారితో పాటు మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పల్లె సత్యం వంశరాజ్, స్థానిక మాజీ కార్పొరేటర్ కుతాడి శ్రీకాంత్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత కొంతకాలంగా ఈ రెండు కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక, రోడ్లు అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నేడు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో పాల్గొన్నవారు: ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సింగారెడ్డి శారదా మనోహర్ రెడ్డి, కృష్ణ గౌడ్, మేడ్చల్ ఏ - బ్లాక్ అధ్యక్షులు మాట్లా శ్రీనివాస్, జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాట్లా వినయ్, ప్రధాన కార్యదర్శి డి ఎస్ ఎస్ వెంకటేశ్వర్లు, గజ్వేల్ శంకర్, నాయకం భాస్కర్, కోశాధికారి పోలాస కిరణ్, నాయకులు అబ్బాగోని రాజు గౌడ్, మెట్టు వెంకన్న, జడల బాలకృష్ణ, సత్యనారాయణ, రాజు యాదవ్, జాన్ విజయరాయ్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం

కాసిపేట, అక్టోబర్ 30: (మన మీ వార్త మండల ప్రతినిధి)

కార్మికుల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నిర్వహించి, కార్మికులకు హక్కులు సాధించిపెట్టిన మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘం ఏఐటీయూసీ అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బెల్లంపల్లి శాఖ కార్యదర్శి దాగం మల్లేష్ అన్నారు.ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కాసిపేట రెండవ గని వద్ద గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి శాఖ కార్యదర్శి దాగం మల్లేష్, గని కార్యదర్శి గొల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 1920 అక్టోబర్ 31న బొంబాయిలోని ఎంపైర్ థియేటర్‌లో ఏఐటీయూసీ స్థాపించబడిందని గుర్తుచేశారు. లాలా లజపతిరాయ్ తొలి అధ్యక్షుడిగా, దీవాన్ చమన్‌లాల్ తొలి ప్రధాన కార్యదర్శిగా వ్యవహరించారని తెలిపారు.దేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని, 1921లో ఝరియాలో జరిగిన రెండవ మహాసభలో సంపూర్ణ స్వరాజ్య తీర్మానాన్ని ఆమోదించిందని పేర్కొన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, వి.వి. గిరి వంటి ప్రముఖులు ఈ సంఘం మహాసభలకు అధ్యక్షత వహించారని వివరించారు.



సింగరేణి బొగ్గు గనుల్లో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆవిర్భావం నుంచి నిరంతరం పోరాటాలు సాగిస్తోందన్నారు. కార్మికుల ఐక్యతతో హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామ్ కొమురయ్య, అంజత్ ఖాన్, దుర్గం ప్రవీణ్, రాకేష్, సతీష్, శివకుమార్, మహమ్మద్ అమీజ్, రామకృష్ణ, సురేష్, సురేందర్ గౌడ్, హరీష్, ఎల్లయ్య, పవన్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి..

పటాన్ చేరు అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి :



పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం, కొత్తపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ మరియు మహా పూర్ణాహుతి కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గం పార్టీ ఇన్‌ఛార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుమ్మడిదల మండలం బి అర్ ఎస్ ప్రెసిడెంట్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి గారి ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పవిత్ర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆదర్శ్ రెడ్డి గారు, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ్ రెడ్డి గారితో పాటు బి అర్ ఎస్ సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి గారు,గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, జిన్నారం మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి గారు, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తోంట అంజయ్య గారు, సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి గారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ మంజుల సత్యయ్య , కౌన్సిలర్ లు కుమార్ గౌడ్ ,మురళి కిషన్, జైపాల్ రెడ్డి అనంతారం సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ ,గ్రామ పెద్దలు మరియు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపాకటాక్షాలు పొందారు.

నేడు (శనివారం) దేశాయిపేట ఫిల్టర్ షట్‌డౌన్..

- 11 ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

దేశాయిపేట వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పరిధిలోని పోతన రోడ్డులో పైప్‌లైన్ ఇంటర్‌కనెక్షన్ పనులు, కరీమాబాద్ లైన్‌లో లీకేజీ మరమ్మతుల కారణంగా శనివారం (అక్టోబర్ 31) దేశాయిపేట ఫిల్టర్‌ను తాత్కాలికంగా షట్‌డౌన్ చేస్తున్నట్లు (నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు) జీడబ్ల్యూఎంసీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంజయ్ కుమార్ నేడొక ప్రకటనలో తెలిపారు. దీంతో కొత్తవాడ, ఎల్‌బీ నగర్, కాశిబుగ్గ, అబ్బనికుంట, ఆరెపల్లి, ఎనుమాముల, మొగిలిచర్ల, చార్‌బౌలి, మట్టెవాడ, గొర్రెకుంట, జీఆర్ గుట్ట ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలగనుందని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి ముందస్తుగా అవసరమైన నీటిని నిల్వ చేసుకోని సహకరించాలని ఆయన కోరారు.

కొత్తపల్లి లో శ్రీ పోచమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాట సుధా



పటాన్ చేరు అక్టోబర్ 30 మీ వార్త ప్రతినిధి:

గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ గారు ప్రత్యేక అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సమృద్ధి చేకూరాలని ప్రార్థిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయి" అని అన్నారు.

బాలల హక్కులు, చట్టాలపై అవగాహన సదస్సు





లక్ష్మన్ చందా,అక్టోబర్ 30మన మీ వార్త):

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మణ్ చందా మండలంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలల హక్కులు, బాల నేరస్తుల చట్టం-2015, రక్షణ అవసరమైన బిడ్డల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి భవిష్య మాట్లాడుతూ ప్రతి బిడ్డకు ఉండే ప్రాథమిక హక్కులు, బాలల సంరక్షణ సమితి విధులు, హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 15100 ప్రాముఖ్యతను వివరించారు. "పిల్లలను రక్షిద్దాం, వారి హక్కులను గౌరవిద్దాం" అనే నినాదంతో కరపత్రాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో లక్ష్మణ్‌చందా సర్పంచ్ ఓసా కవిత రాజు , ఎంఈఓ రాజు నాయక్, జువైనల్ కోఆర్డినేటర్ నరేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు లింగగౌడ్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెన్యూవబుల్ ఎనర్జీ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

మన మీ వార్త అక్టోబర్ 30వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన TGREDCO REDCO (Renewable Energy Development Corporation). ఆధ్వర్యంలో చేపడుతున్న పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలు, వివిధ సోలార్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా మోడల్ సోలార్ విలేజ్ గా పర్వతగిరి మండలం పర్వతగిరి గ్రామానికి సంబంధించిన డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR)పై సమీక్షించి, ప్రాజెక్టు అమలుకు సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది. మోడల్ సోలార్ విలేజెస్ -- పోతిరెడ్డిపల్లి ఉ కిష్టాపూర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపడుతున్న మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా పోతిరెడ్డిపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లోని గృహజ్యోతి పథకం లబ్ధిదారుల ఇళ్లపై ఉచితంగా 2 ఖఔ సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ పలకల ఏర్పాటు పనుల పురోగతిని సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, పనుల అమలు పురోగతి, సంబంధిత శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో TGREDCO జిల్లా మేనేజర్ రాజేందర్ గంధం, ఛీణజూ రాజు ఆనందం ్లా జజుూ వసంత Lead Bank Manager జీవన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ప్రతి గ్రామపంచాయతీకి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక

- ప్రతి గ్రామానికి సమగ్ర డేటా.. రాబోయే ఐదేళ్ల అభివృద్ధికి స్పష్టమైన కార్యాచరణ మంత్రి సీతక్క





మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

మంత్రి సీతక్క ఆలోచన, ఆదేశాల మేరకు GPSAP-2026 రూపకల్పన
గ్రామ జనాభా, కుటుంబాల స్థితిగతులు, ఉపాధి, గృహవసతి, పశుసంపద, ప్రభుత్వ పథకాల వివరాలతో గ్రామ సమగ్ర ప్రొఫైల్ మూడు నుంచి ఐదేళ్ల అభివృద్ధి ప్రణాళిక.. ప్రస్తుత ఏడాదికి ప్రత్యేక వార్షిక కార్యాచరణ గ్రామ అవసరాలు, ప్రాధాన్యతల ఆధారంగా అభివృద్ధి పనుల ఎంపిక వివిధ శాఖల సమన్వయం తో అభివృద్ధి పనులు ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక వెబ్‌సైట్, అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డాష్‌బోర్డు ఏర్పాటు లక్ష్యం ప్రతి నెలా గ్రామపంచాయతీ సమావేశంలో ూూూూపై సమీక్ష పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులకు బాధ్యతలు.. సమాచారం ఇవ్వని, తప్పుడు సమాచారం ఇచ్చే అధికారులపై చర్యలు తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామాల అభివృద్ధి.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రణాళికాబద్ధమైన పాలన లక్ష్యంగా GPSAP

ఉత్తర్వులు జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ

నూతన గృహ ప్రవేశానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి!

మేఘన--మహేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

వనపర్తి 9వ వార్డు మర్రికుంటలో ఘనంగా గృహ ప్రవేశ వేడుక

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి పట్టణంలోని 9వ వార్డు మర్రికుంటకు చెందిన గుంటి మేఘన--మహేష్ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు మాజీ మంత్రి, బీఆర్ఎస్



నాయకుడు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన మేఘన--మహేష్ దంపతులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగిన ఈ గృహ ప్రవేశ వేడుక సందడిగా సాగింది. ఈ కార్యక్రమంలో చీర్ల శ్రీనివాసులు, భేదడి కుమార్, తిరుమలేష్, విష్ణు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు...

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది. పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది.

విజయవాడ మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు క్రైస్తవ, దళిత సంఘాల బహిరంగ మద్దతు

-- గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని పిలుపు

-- రాజకీయ ఒత్తిళ్లకు, ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలి





విజయవాడ, అక్టోబర్ 30 (మన మీ వార్త):

విజయవాడ నగర మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావు, ఐపీఎస్‌కు పలు క్రైస్తవ, దళిత సంఘాలు బహిరంగ మద్దతు ప్రకటించాయి. క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా సహకారంతో విజయవాడ నగరంలోని దళిత, దళిత క్రైస్తవ, బీసీ-సీ క్రైస్తవ సంఘాలు, వివిధ చర్చిలు, పాస్టర్ ఫెలోషిప్‌ల ప్రతినిధులు ఏకాభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాయి. మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు కేటాయించిన గ్యాస్ సిలిండర్ గుర్తుకు ఓటు వేయాలని క్రైస్తవ ఓటర్లకు పిలుపునిచ్చాయి. నవంబర్ 1వ తేదీ ఆదివారం కావడంతో క్రైస్తవ ఓటర్లు చర్చి ప్రార్థనలకు ముందు లేదా ప్రార్థనలు ముగిసిన అనంతరం తమ రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని సంఘాల ప్రతినిధులు కోరారు. ఎలాంటి రాజకీయ పార్టీల ఒత్తిళ్లకు, ప్రలోభాలకు గురికాకుండా తమ మనసాక్షి ప్రకారం నచ్చిన అభ్యర్థికి స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు.

విజయవాడ నగర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, మత స్వేచ్ఛకు ప్రాధాన్యమిచ్చే స్వతంత్ర అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావుకు దళిత, బీసీ-సీ, మైనారిటీ, దళిత క్రైస్తవ ఓటర్లు మద్దతు తెలపాలని సంఘాల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

మద్దతుపై ప్రత్యేక పత్రికా సమావేశం

ఏబీ వెంకటేశ్వరరావుకు మద్దతు ప్రకటిస్తూ నగరంలోని పలు క్రైస్తవ సంఘాలు, పాస్టర్ ఫెలోషిప్‌లు, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సమాఖ్య, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ప్రత్యేక పత్రికా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు బిషప్‌లు, పాస్టర్లు, క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఇండియన్ క్రిస్టియన్ సెక్యులర్ పార్టీకి చెందిన కె. సొలొమోను రాజు, ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సంఘాల సంక్షేమ సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ కెన్నెడీ, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా విజయవాడ సిటీ కమిటీ ఇన్‌చార్జ్ జెరూసలేం మత్తయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆల్ ఇండియా దళిత క్రైస్తవ సమాఖ్య ప్రతినిధి మట్ట ప్రభాత్ కుమార్, విజయవాడ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు పాస్టర్ నెహెమ్యా, చైర్మన్ రెవరెండ్ జాన్ పాల్, క్రిస్టియన్ పొలిటికల్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు బిషప్ జాన్ కెన్నెడీ, ఇండియన్ క్రిస్టియన్ సెక్యులర్ పార్టీ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ కె. సాల్మన్ రాజ్‌తో పాటు పలువురు బిషప్‌లు, పాస్టర్లు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు. మేయర్ అభ్యర్థికి తమ సంఘాల తరఫున ప్రకటించిన మద్దతును ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు కోరారు.

బీజేపీలోకి గజవాడ సోదరులు

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 30, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నిజామాబాద్ నగరానికి చెందిన గజవాడ సోదరులుగా ప్రసిద్ధిగాంచిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ గజవాడ హనుమంతరావు, అతని సోదరుడు మాజీ కార్పొరేటర్ సివిల్ ఇంజనీర్ గజవాడ గణేష్ గుప్తలు బీజేపీలో చేరారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి ఆధ్వర్యంలో ఇద్దరు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో గజవాడ సోదరులను రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. వారితో పాటు పలువురు రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారులు, ఇంజనీర్లు బీజేపీలో చేరారు. నిజామాబాద్ అర్బన్ లో బీజేపీ బలోపేతానికి పార్టీ ఆదేశానుసారం పని చేస్తానని పార్టీలో చేరిన గజవాడ హనుమంతురావు, గణేష్ గుప్తలు తెలిపారు. గజవాడ హనుమంతురావు ప్రస్తుతం దిశ కమిటీ సభ్యులుగా పని చేస్తున్నారు. గజవాడ గణేష్ గుప్త వైశ్య సామాజిక వర్గంతో పాటు ఇతర సామాజిక సేవా రంగాలలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తున్నారు.



అర్బన్ ఎమ్మెల్యే గైర్హాజరు

భారతీయ జనతా పార్టీలో నిజామాబాద్ నగరానికి చెందిన వైశ్య సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు చేరిక సమయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు పార్టీలో చేరుతుండగా లోకల్ ఎమ్మెల్యే హాజరుకాకపోవడంలో మతలబు ఏమిటని చర్చ జరుగుతుంది. వైశ్య సామాజిక వర్గంలో ధన్ పాల్, గజవాడ ఫ్యామిలీల మధ్య విభేదాలు ఉన్నాయనే విషయం అందరికీ తెల్సిందే. ఇప్పటి వరకు రెండు కుటుంబాలు వేర్వేరు రాజకీయ పార్టీలలో ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం అందరూ బీజేపీలో ఉండడంతో పార్టీ బలోపేతం అవుతుందని చెప్పవచ్చు.



సబ్‌స్టేషన్‌లో మద్యం కలకలం.. విచారణ ఎప్పుడు?

ఖానాపురం (మీ వార్త ప్రతినిధి) :

ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాల్సిన బాధ్యత కలిగిన విద్యుత్ శాఖ సిబ్బంది విధి నిర్వహణ సమయంలోనే మద్యం సేవించినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఖానాపురం మండలం మంగళవారిపేట సబ్‌స్టేషన్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన విద్యుత్ శాఖ పనితీరుపై పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది.
అక్టోబర్ 29 గురువారం వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో లైన్ ఇన్‌స్పెక్టర్‌తో రాజుతో పాటు ఎస్ ఎల్ ఐ ,ఇద్దరు ఏఎల్ ఎంలు , ముగ్గురు అన్ మ్యాన్డ్ ఉద్యోగులు ,సబ్ స్టేషన్ ఆపరేటర్ సబ్‌స్టేషన్‌లో మద్యం సేవించినట్లు స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో కారణాలు తెలుసుకునేందుకు సబ్‌స్టేషన్‌కు వెళ్లిన రైతులకు సిబ్బంది మద్యం మత్తులో కనిపించినట్లు సమాచారం. స్థానికుల సమాచారంతో మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకోవడంతో పలువురు సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోగా, లైన్ ఇన్‌స్పెక్టర్ పిట్టల రాజు



మాత్రం మద్యం మత్తులో అక్కడే ఉండిపోయాడు. ఇదే సబ్‌స్టేషన్ పరిధిలోని నాజీతండాకు చెందిన మహిళా కౌలు రైతు భూక్యా మంగమ్మ ఈ నెల 25న విద్యుదాఘాతంతో మృతి చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన జరిగి కొద్ది రోజులకే సబ్‌స్టేషన్‌లో సిబ్బంది మద్యం సేవించినట్లు ఆరోపణలు రావడం రైతుల్లో ఆగ్రహానికి కారణమవుతోంది.
విద్యుత్ సరఫరా, విద్యుత్ ప్రమాదాల నివారణ, అత్యవసర సమయాల్లో స్పందన వంటి కీలక బాధ్యతలు నిర్వహించే సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి సమయంలో మద్యం సేవించినట్లు ఆరోపణలు రావడం ప్రజల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది.

ఉన్నతాధికారుల విచారణ ఏది ?

ఈ ఘటనపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? సంబంధిత సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించారా? విధి నిర్వహణ సమయంలో మద్యం సేవించినట్లు ఆరోపణలు నిజమైతే శాఖాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని రైతులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, విద్యుత్ భద్రతకు సంబంధించిన అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా శాఖ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

అభివృద్ధి పనుల్లో నాణ్యతో సకాలంలో పూర్తి చేయాలి

- నాణ్యతలో రాజీ పడితే బిల్లుల్లో కోత తప్పదు

- జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న

మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





గ్రేటర్ వరంగల్ నగర పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.
శుక్రవారం ఉదయం నగరంలోని వివిధ ప్రాంతాల్లో పూర్తయిన, కొనసాగుతున్న అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరంగల్ పరిధిలోని కాశీబుగ్గ సర్కిల్, పోతరాజుపల్లి, ఉర్సు, తోట మైదానం, గిర్మాజిపేట, చార్‌బౌలి, లక్ష్మీపురం మార్కెట్ తదితర ప్రాంతాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పనులను వరంగల్ చౌరస్తా వద్ద చేపట్టిన పైప్‌లైన్ పనులను తనిఖీ చేశారు.
అదేవిధంగా ఖాజీపేట సర్కిల్ పరిధిలోని బంధం చెరువు, ఖాజీపేట దర్గా సమీపంలో, పిస్తా హౌస్ ప్రాంతాల్లో చేపట్టిన పనులతో పాటు శాయంపేటలో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను, ఉర్సు వద్ద నిర్మిస్తున్న యుపిహెచ్సి భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనుల పూర్తిలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని, నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడితే సంబంధిత బిల్లుల్లో కోత విధించడం జరుగుతోందని హెచ్చరించారు.
అనంతరం శాయంపేటలో పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్వచ్ ఆటో ప్రతిరోజూ చెత్త సేకరిస్తుందా అని నగరవాసులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు తగిన సూచనలు చేశారు. ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని, పారిశుద్ధ్య పనులపై అధికారులు నిత్యం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.
ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సంజయ్ కుమార్, రవికుమార్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఫాక్స్‌సాగర్ అభివృద్ధికి హైడ్రా భారీ కార్యాచరణ..

- 2027 అక్టోబర్ నాటికి స్వచ్ఛమైన జలాశయంగా తీర్చిదిద్దుతాం: కమిషనర్ రంగనాథ్

మీ వార్త / కుత్బుల్లాపూర్ :

కాలుష్య కోరల్లోంచి విముక్తి అభివృద్ధికి హైడ్రా శ్రీకారం జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ చెరువుకు మహర్దశ పట్టనుంది. జలాశయాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి, స్వచ్ఛమైన నీటితో కళకళలాడే అందమైన సరస్సుగా తీర్చిదిద్దేందుకు హైడ్రా ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ (ఐఏఎస్) క్షేత్రస్థాయిలో పర్యటించి, అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, ఇటీవల తొలగించిన అక్రమ బోరుబావులను పరిశీలించారు.

చెరువు పరిసరాల్లో అక్రమంగా నీటి వ్యాపారం సాగిస్తున్న వారిపై హైడ్రా మంగళవారం కొరడా ఝళిపించింది. ఫాక్స్‌సాగర్ సమీపంలో ఏర్పాటు చేసిన ఏడు అక్రమ బోరుబావులను తొలగించడంతో పాటు వాటికి అనుసంధానంగా ఉన్న పైపులైన్లను తొలగించింది. అక్రమంగా నీటిని తరలించేందుకు వినియోగిస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకుంది.

హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ స్టిక్కర్లు ఉన్న ట్యాంకర్లను సైతం అక్రమ నీటి వ్యాపారానికి వినియోగిస్తున్నట్లు గుర్తించింది.

ఈ సందర్భంగా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. 2027 అక్టోబర్ నాటికి ఫాక్స్‌సాగర్‌ను స్వచ్ఛమైన నీటితో నిండిన అందమైన సరస్సుగా తీర్చిదిద్ది ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని ఆక్రమించి నిర్మించిన ఎలాంటి కట్టడాలనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. చెరువు భూములను ఆక్రమించి అక్రమ



నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణే లక్ష్యంగా ఆక్రమణల తొలగింపుతో పాటు అక్రమ నీటి వ్యాపారానికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేస్తామని రంగనాథ్ స్పష్టం చేశారు. దీంతో ఫాక్స్‌సాగర్ అభివృద్ధిపై స్థానికుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు, రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

- శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లాలో ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో ఎల్‌నినో ప్రభావంపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళికలు (యాక్షన్ ప్లాన్) రూపొందించి, చేపట్టాల్సిన నివారణా చర్యల వివరాలతో నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, దాని వల్ల కలిగే వాతావరణ మార్పులు, వ్యవసాయంపై పడే ప్రభావం తదితర అంశాలపై ప్రజలకు, ముఖ్యంగా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు చర్యలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ సందర్భంగా సమాచార



పౌర సంబంధాల శాఖ, తెలంగాణ సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి (ఘూ) కళాకారులు ఎల్‌నినోపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పాటల సీడీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. తూర్పు నియోజకవర్గం టీమ్ లీడర్ జూపాక శివ, గౌరారపు యుగంధర్ తమ కళాబృందంతో రూపొందించిన ఈ పాటల ద్వారా ఎల్‌నినో ప్రభావం వలన తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, రైతులు పాటించాల్సిన వ్యవసాయ పద్ధతులపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే కాకుండా, దాని ప్రభావాన్ని తగ్గించేందుకు



తీసుకోవాల్సిన నివారణ చర్యలపై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. శాఖల వారీగా అనగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ, విద్యుత్, గ్రౌండ్ వాటర్, పశుసంవర్ధ శాఖలు తయారు చేసిన నివేదికల ఆదరంగా ప్రజలకు కళాకారులు తమ పాటల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి,ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ ఆనందం సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలి

- అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

- ఫారం-18 దరఖాస్తుల పరిశీలన, అర్హత ప్రమాణాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలి

మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన శుక్రవారం వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదు ప్రక్రియపై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎన్నికల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, అర్హులైన పట్టభద్రులందరికీ ఫారం-18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకునే విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియలో భాగంగా స్వీప్ (ఞఒజుజూ) కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

ఫారం-18 దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

అర్హులైన పట్టభద్రుల నుంచి అందిన ఫారం-18 దరఖాస్తులను ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని, ఎలాంటి దరఖాస్తులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులతో సమర్పించిన డిగ్రీ సర్టిఫికెట్లు, మార్కుల మెమోలు, ఇతర విద్యార్హత ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు అర్హతలు పట్టభద్రుల ఓటరు జాబితాను ప్రతి ద్వైవార్షిక ఎన్నిక లేదా ఉప ఎన్నికకు ముందు కొత్తగా (ణవ చీశీఱశీ) రూపొందిస్తారని, గతంలో ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ అర్హులైన పట్టభద్రులు తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అభ్యర్థులు సంబంధిత పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో సాధారణ నివాసితులై ఉండటంతో పాటు,



అర్హత తేదీ 01.11.2026 నాటికి కనీసం మూడు సంవత్సరాల ముందే నిర్దేశిత విద్యార్హతను పొంది ఉండాలని వివరించారు.

31.10.2023 లేదా అంతకుముందు డిగ్రీ పరీక్ష ఫలితాలు ప్రకటించబడిన లేదా ప్రచురించబడిన పట్టభద్రులు మాత్రమే మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

మూడు సంవత్సరాల కాలపరిమితిని డిగ్రీ పట్టా ప్రదానోత్సవం తేదీ ఆధారంగా కాకుండా పరీక్ష ఫలితాలు ప్రకటించిన తేదీ ఆధారంగా లెక్కించాలని స్పష్టం చేశారు.

దరఖాస్తుల సమర్పణలో నిబంధనలు పాటించాలి

- నేరుగా దరఖాస్తు చేసుకునే వారు విద్యార్హతకు సంబంధించిన అసలు ధ్రువపత్రాలను అధికారులకు చూపించాలి.

అసలు ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం,అవి సరైనవా లేదా , తిరస్కరించబడినవా అనే వివరాలు సంబధిత పరిశీలన అధికారి నమోదు చేయాలన్నారు.

- తపాలా ద్వారా పంపే దరఖాస్తులకు విద్యార్హత ధ్రువపత్రాల ధ్రువీకరించిన ప్రతులను జతచేయాలి. దరఖాస్తు దారులు సంబంధిత పట్టభద్రుల నియోజక వర్గ పరిధిలో సాధారణ నివాసితులుగా ఉండాలనే నిబంధన తప్పనిసరిగా పాటించాలన్నారు

- రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు (దీూూం), రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పించడానికి అనుమతి లేదని తెలిపారు.

- విద్యాసంస్థల అధిపతులు తమ సంస్థల్లో పనిచేసే అర్హులైన సిబ్బంది దరఖాస్తులను సమర్పించవచ్చు.

- ఒకే చిరునామాలో నివసించే అర్హులైన కుటుంబ సభ్యుల తరఫున కూడా తగిన ధ్రువీకరణతో దరఖాస్తులు సమర్పించవచ్చు.

ఆన్‌లైన్‌లో ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ

అర్హులైన పట్టభద్రులు అవసరమైన విద్యార్హత ధ్రువపత్రాలను జతచేసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫారం-18 దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

అధికారిక వెబ్‌సైట్:
ఫ్ట్రిజూం://ఎవశీంవతీఎం2ి.వశ్రీఖఅస్ట్రుఱు.స్ట్రశీజ.అఅ/మీజ/ఖీశీతీఎ18.ఖంజూఞ

అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

ప్రభుత్వ ఉద్యోగులు, వివిధ విద్యాసంస్థల సిబ్బంది, పట్టభద్రులు, సాధారణ ప్రజలకు ఓటరు నమోదు అర్హతలు, దరఖాస్తు విధానంపై విస్తృత అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలతో సంపూర్ణంగా దరఖాస్తులు సమర్పించేలా ప్రోత్సహించాలని ఆదేశించారు.

సంబంధిత ప్రభుత్వ శాఖలు, విద్యాసంస్థల అధికారులు అర్హులైన పట్టభద్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా ఎన్నికల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఓటరు జాబితా రూపకల్పన ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కలెక్టర్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్,హన్మకొండ అదనపు కలెక్టర్ రవి, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎన్నికల అధికారులు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఆర్డీఓలు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కూరలో బల్లి

హైదరాబాద్ జేఎన్‌టీయూ మంజీర హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం రాత్రి డిన్నర్ చేసేందుకు వెళ్లిన విద్యార్థులకు వడ్డించిన కూరలో బల్లి కనిపించడంతో వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే కూరలో ఉన్న బల్లిని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆహారంలో బల్లి రావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో భోజన నాణ్యతను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో పరిశుభ్రత పాటించడంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు!

- వనపర్తిలో డ్రై డే కార్యక్రమం,మురుగు కాలువల శుభ్రతపై దృష్టి
- పిచ్చిమొక్కల తొలగింపు,దోమల నివారణ మందు పిచికారీ
- ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన
- మురుగు కాలువలు, రోడ్ల శుభ్రతకు చర్యలు
- నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లింపు





ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ల ఆదేశాల మేరకు 'డ్రై డే ట్యూస్‌డే--ఫ్రైడే' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇందులో భాగంగా ప్రజలకు వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడంతో పాటు పారిశుధ్య పనులు చేపట్టారు.మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పిచ్చిమొక్కలను తొలగించి, మురుగు కాలువలు, రోడ్లను శుభ్రం చేశారు. మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు దోమల నివారణ మందును పిచికారీ చేశారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ సిబ్బంది, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

మహబూబాబాద్ జిల్లా.

వివో' (VIVO)

భవనాల నిర్మాణంలో వేగం పెంచాలి

- వివిజి రాంజీ పథకం ద్వారా గ్రామాలు అభివృద్ధిచర్యలు,

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.



మన మీ వార్త అక్టోబర్ 30 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో (387) భవనాలు మంజూరు కాగా, (90) భవనాల నిర్మాణాలు ప్రారంభం కానీ నేపథ్యంలో సంబంధిత సర్పంచులు, అధికారులతో నిర్మాణం విషయంలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో ప్రభుత్వం చేపడుతున్న 'వివో' (ఎ×ూూ) భవనాల నిర్మాణం, వాటికి సంబంధించి తీసుకుంటున్న, నిధుల సమర్థవంతమైన వినియోగం పారదర్శకత: వివో భవనాల నిర్మాణ పనులకు సంబంధించి కేటాయించిన నిధులు సకాలంలో విడుదలయ్యేలా చూస్తూ, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పరిశీలనలు (Monitoring) నిర్వహించాలని, స్థానిక సేవలకు కేటాయింపు ఈ భవనాలు పూర్తయిన తర్వాత వాటిని కేవలం కార్యాలయాలుగా మాత్రమే కాకుండా, ప్రజలకు అవసరమైన వివిధ ప్రభుత్వ సేవలందిస్తూ బహుళ ప్రయోజన కేంద్రాలుగా (వీబశ్రీఅ-జూబతీజూశీంవ ఱశీఎఎబఅఱ్ఎ ంజూఱుఎవం) ఉపయోగపడేలా ప్రణాళిక రూపొందించడం జరుగుతున్నదన్నారు, నిర్మాణ వేగవంతం భూమిపూజ కార్యక్రమాలు పూర్తయిన చోట పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా భవనాల నిర్మాణాలు పూర్తయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు , యంత్రాంగం సమన్వయంతో ముందుకు వెళ్లాలన్నారు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ఈ భవనాల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన పాలనను మరింత వేగంగా అందించవచ్చు అనే గొప్ప ఉద్దేశంతో భవనాల నిర్మాణం చేపట్టిందని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు,

ఈ కార్యక్రమంలో డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, పిఆర్ఈఈ, డిపిఓ రేవంత్, డివిజనల్ పంచాయతీ అధికారి పుల్లారావు, ఏపిఓలు, సంబంధిత గ్రామాల సర్పంచ్ లు, వివో అధ్యక్ష, కార్యదర్శులు, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

హైదరాబాద్ మలక్‌పేట్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై పోలీసులు తనిఖీలునిర్వహించారు. మూసారాంబాగ్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడింది. ఆటోలో అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తరలిస్తుండగా ఎస్ఐ తేజ్య నాయక్ బృందం గుర్తించింది. ఆటో డ్రైవర్ను విచారించగా సిరిపురం కాలనీలోని గోదాములో భారీ నిల్వలుబయటపడ్డాయి. పోలీసులు గోదామును తనిఖీ చేసి నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి మధుసూదన్ (61), ఆటో డ్రైవర్ ధూప సుధాకర్ను అదుపులోకి తీసుకున్నారు. గుడిమల్కాపూర్, కిషన్‌బాగ్ ప్రాంతాల నుంచి పొగాకు ఉత్పత్తులు తీసుకొచ్చి మలక్‌పేట్ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడి అయింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసారు.

మచిలీపట్నంలో వర్ష బీభత్సం..

రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

మచిలీపట్నం అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

జవహర్ నగర్ లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం - పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం

- రాజీవ్ గాంధీ నగర్ అంగన్వాడీలో ఘనంగా అవగాహన సదస్సు - హాజరైన ICDS అధికారి స్వాతి.

జవహర్ నగర్, అక్టోబర్ 30: (వార్త ప్రతినిధి)



స్వచ్ఛతే సేవ - స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ సెక్టార్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం విస్తృతంగా స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాజీవ్ గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఆకట్టుకుంది.

ప్రధానంగా చర్చించిన అంశాలు: ఈ కార్యక్రమంలో xజణూ అధికారులు, సూపర్ వైజర్లు ప్రజలకు, ముఖ్యంగా తల్లులకు అనేక అంశాలపై లోతైన అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడటం, మురుగు కాలువలను శుభ్రంగా ఉంచడం, దోమల వ్యాప్తిని అరికట్టడం గురించి వివరించారు. చెత్తను వేరు చేసి - తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, గోర్లు కత్తిరించుకోవడం, రోజూ స్నానం చేయడం వంటి అలవాట్లను పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని తల్లులకు సూచించారు. పరిశుభ్రత లోపం వల్ల వచ్చే డయేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల గురించి, వాటిని నివారించే మార్గాల గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం, పిల్లల ఎదుగుదల, గర్భిణీల ఆరోగ్యం కోసం పరిశుభ్రత ఎంత అవసరమో తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, దానికి బదులుగా గుడ్డ సంచులను వాడాలని పిలుపునిచ్చారు.అనంతరం అంగన్వాడీ కేంద్రం పరిసరాలను, వంట గదిని శుభ్రం చేసి, స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. "స్వచ్ఛమైన పరిసరాలు - ఆరోగ్యకరమైన జీవనం మనందరి బాధ్యత" అనే నినాదంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆల్వాల్ xజణూ ప్రాజెక్ట్ అధికారి స్వాతి , జవహర్ నగర్ సెక్టార్ సూపర్ వైజర్ వరలక్ష్మి , అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, స్థానిక తల్లులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇసుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది.పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ప్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా చేరుకోవడానికి ఈ నిర్మాణ వ్యయాల పెరుగుదలే ప్రధాన కారణం.ఈ సంక్షోభం నుంచి నిర్మాణ రంగాన్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని నరెడ్కో , క్రెడాయ్ వంటి రియల్టర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిర్మాణ సామాగ్రిపై విధిస్తున్న జీఎస్టీ శ్లాబులను తగ్గించాలని, సిమెంట్ మరియు స్టీల్ ధరల కృత్రిమ పెంపుదలను అరికట్టేందుకు ఒక నియంత్రణ యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం తగ్గితేనే గృహ కొనుగోలుదారులకు ఉపశమనం లభించడంతో పాటు రియల్ ఎస్టేట్ మార్కెట్ స్థిరమైన వృద్ధి సాధిస్తుందని బిల్డర్లు పేర్కొంటున్నారు.

నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

హైదరాబాద్ మలక్పేట్లో నిషేధిత పొగాకు ఉత్పత్తుల అక్రమ రవాణాపై పోలీసులు తనిఖీలునిర్వహించారు. మూసారాంబాగ్ రోడ్డులోని మోర్ సూపర్ మార్కెట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టుబడింది. ఆటోలో అక్రమంగా పొగాకు ఉత్పత్తులను తరలిస్తుండగా ఎస్ఐ తేజ్య నాయక్ బృందం గుర్తించింది. ఆటో డ్రైవర్ను విచారించగా సిరిపురం కాలనీలోని గోదాములో భారీ నిల్వలుబయటపడ్డాయి. పోలీసులు గోదామును తనిఖీ చేసి నిషేధిత పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. వ్యాపారి మధుసూదన్ (61), ఆటో డ్రైవర్ ధూప సుధాకర్ను అదుపులోకి తీసుకున్నారు. గుడిమల్కాపూర్, కిష్నాబ్ ప్రాంతాల నుంచి పొగాకు ఉత్పత్తులు తీసుకొచ్చి మలక్పేట్ పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడి అయింది. నిషేధిత పొగాకు ఉత్పత్తులతో పాటు రవాణాకు ఉపయోగించిన ఆటోను సీజ్ చేసారు.

మచిలీపట్నంలో వర్ష బీభత్సం..

రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

మచిలీపట్నం అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు సకాలంలో బయటకు వెళ్లకపోవడంతో నగరంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వలను తొలగించి, రహదారులపై సాధారణ పరిస్థితులు నెలకొనేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు ఒకవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు రెండు రోజులైనా రోడ్లపై నీరు తగ్గకపోవడం నగర ప్రజలకు మరింత భారంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించే చర్యలను వేగవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కూరలో బల్లి

హైదరాబాద్ జేఎన్టీయూ మంజీర హాస్టల్లో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం రాత్రి డిన్నర్ చేసేందుకు వెళ్లిన విద్యార్థులకు వడ్డించిన కూరలో బల్లి కనిపించడంతో వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే కూరలో ఉన్న బల్లిని సెల్ఫోన్లలో వీడియోలు తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆహారంలో బల్లి రావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్లో భోజన నాణ్యతను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు. హాస్టల్లో పరిశుభ్రత పాటించడంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజపేటలో కొండచిలువ కలకలం!

- గొర్రెను మింగినట్లు గ్రామస్తుల వెల్లడి!

- పాత ఇళ్ల గోడల మధ్య భారీ కొండచిలువ,రాత్రివేళల్లో గ్రామస్తుల్లో భయాందోళనలు!

- జనావాసాల మధ్య కొండచిలువ సంచారం,ప్రజల్లో ఆందోళన!

- కొండచిలువను సురక్షితంగా పట్టుకుని జనావాసాలకు దూరంగా విడిచిపెట్టాలి!

- జమ్ము, పిచ్చిమొక్కలతో నిండిన పాత ఇళ్ల పరిసరాలు,ప్రమాదం పొంచి ఉందంటున్న గ్రామస్తులు!

- సర్పంచ్ ఎల్లయ్య స్పందించాలి,పొదలు తొలగించి ప్రజలకు భరోసా కల్పించాలి!

- అటవీ శాఖ అధికారులు తక్షణమే రంగంలోకి దిగాలి!

- చిన్నపిల్లలు, పశువుల భద్రతపై ఆందోళన, నిద్రలేని రాత్రులు గడుపుతున్న గ్రామస్తులు!


- కొండచిలువను గ్రామస్తులే పట్టుకోవద్దు,శిక్షణ పొందిన రెస్క్యూ సిబ్బందితో చర్యలు తీసుకోవాలి!

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : వనపర్తి మండలం రాజపేట గ్రామంలోని కింది గేరిలో కొండచిలువ కనిపించడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. జనిగే పెద్ద కురుమయ్య, వడ్డీ హనుమంతుకు చెందిన పాత ఇళ్ల గోడల మధ్య కొండచిలువ ఉన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో జమ్ము, పిచ్చిమొక్కలు, చెట్ల పొదలు విపరీతంగా పెరిగిపోవడంతో పాములు, ఇతర జీవులు సంచరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెను మింగిన కొండచిలువ? గ్రామస్తుల్లో కలవరం!

గురువారం రాత్రి కొండచిలువ ఒక గొర్రెను మింగినట్లు గ్రామస్తులు వెల్లడిస్తున్నారు. గొర్రెను మింగిన అనంతరం కూడా అదే ప్రాంతంలో కొండచిలువ ఉన్నట్లు వారు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో రాత్రివేళల్లో ఇళ్ల నుంచి బయటకు రావాలన్నా, పరిసర ప్రాంతాల్లో తిరగాలన్నా ప్రజలు భయపడుతున్నారని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, పశువుల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది.







పిచ్చిమొక్కలు, జమ్ముతో ప్రమాదం, పట్టించుకునేవారేరీ?

పాత ఇళ్ల గోడల మధ్య, ఖాళీ స్థలాల్లో జమ్ము, పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరిగిపోవడంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారాయని స్థానికులు అంటున్నారు. దట్టమైన పొదల్లో పాములు, ఇతర జీవులు దాక్కునే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు.ఈ ప్రాంతాన్ని సంబంధిత అధికారులు పరిశీలించి, ప్రమాదకరంగా పెరిగిన పొదలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కొండచిలువను పట్టుకుని సురక్షిత ప్రాంతానికి తరలించాలి!

గ్రామ ప్రజల ప్రాణభద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ అధికారులు, అర్హత కలిగిన స్నేక్ రెస్క్యూ సిబ్బంది వెంటనే స్పందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కొండచిలువకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని, అటవీ శాఖ నిబంధనల ప్రకారం జనావాసాలకు దూరంగా ఉన్న అనువైన సహజ ఆవాసంలో విడిచిపెట్టాలని కోరుతున్నారు.కొండచిలువను పట్టుకోవడానికి గ్రామస్తులు స్వయంగా ప్రయత్నించకుండా, శిక్షణ పొందిన సిబ్బందికి సమాచారం అందించాలని సూచిస్తున్నారు. అధికారులు ఆలస్యం చేయకుండా తగిన చర్యలు తీసుకుని గ్రామ ప్రజల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించాలని కోరుతున్నారు.

సర్పంచ్ ఎల్లయ్య స్పందించాలి,గ్రామంలో పరిశుభ్రతకు చర్యలు చేపట్టాలి!

రాజపేట గ్రామ సర్పంచ్ ఎల్లయ్య ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కొండచిలువ కనిపించిన ప్రాంతంతో పాటు చుట్టుపక్కల ఉన్న జమ్ము, పిచ్చిమొక్కలు, ముళ్లపొదలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అటవీ శాఖ అధికారులు, గ్రామ పంచాయతీ సమన్వయంతో సమస్యను పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ప్రమాదం కలగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా గ్రామంలోని ఖాళీ స్థలాలు, పాత ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామ ప్రజల డిమాండ్ ఒక్కటే!

కొండచిలువను సురక్షితంగా పట్టుకోవాలి.జనావాసాలకు దూరంగా విడిచిపెట్టాలి.ప్రమాదకరమైన పొదలను తొలగించాలి.రాజపేట గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలి!అధికారులు, గ్రామ పంచాయతీ తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని రాజపేట గ్రామ ప్రజలు కోరుతున్నారు...

అమరవీరుల స్ఫూర్తితో...129 యూనిట్ల రక్తదానం!

- పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం విజయవంతం

- రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన యువత, ప్రజలు, పోలీసు సిబ్బంది

- రక్తదాతలకు ప్రశంసా పత్రాలు, పండ్లు అందజేసిన జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి

- పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సేవా కార్యక్రమం

- 129 మంది స్వచ్ఛంద రక్తదాతలు,129 యూనిట్ల రక్తం సేకరణ

- సేకరించిన రక్తం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందజేత

- అత్యవసర సమయాల్లో రక్తదానం ప్రాణదానంతో సమానం ఎస్పీ

- అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజాసేవలో భాగస్వాములు కావాలి

ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త :

వనపర్తి జిల్లా న్యూస్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా వనపర్తి జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ఈ శిబిరంలో ప్రజలు, యువత, విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బంది





ఉత్సాహంగా పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. మొత్తం 129 మంది రక్తదానం చేయగా, 129 యూనిట్ల రక్తాన్ని సేకరించి వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందజేశారు.

అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: ఎస్పీ డి. సునీత రెడ్డి

ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాజం, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రక్తదానం,మరొకరికి ప్రాణదానం!

అత్యవసర వైద్య పరిస్థితుల్లో రక్తం ఎంతో విలువైనదని, సకాలంలో రక్తం అందించడం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకుని, అర్హత ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు.రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఎస్పీ అభినందించారు. రక్తదాతలకు ప్రశంసా పత్రాలు, పండ్లు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోలీసు, వైద్య సిబ్బంది సమన్వయంతో విజయవంతం...

ఈ కార్యక్రమంలో వనపర్తి సాయుధ దళ అదనపు ఎస్పీ వీరారెడ్డి, లా అండ్ ఆర్డర్ డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ రమేష్, ఆత్మకూరు సీఐ శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పల నాయుడు, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ జ్యోతి, ఆర్ఎం డాక్టర్ జావీద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొని శిబిరం విజయవంతానికి సహకరించారు.అమరవీరుల త్యాగాలకు ఘన నివాళిగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం.. మానవతా సేవకు, ప్రజల ప్రాణాలను కాపాడాలనే సంకల్పానికి ప్రతీకగా నిలిచింది...

రాయదుర్గం, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో వన్ వే

హైదరాబాద్ : హైదరాబాద్ ఐటీ కారిడార్తో పాటు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లో నిత్యం వేలాది మంది టెక్కీలను, వాహనదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ యంత్రాంగం భారీ కార్యాచరణను సిద్ధం చేసింది. ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే రెండు ప్రధాన జంక్షన్లలో త్వరలోనే వన్ వే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాల్లో సమగ్ర ట్రాఫిక్ అధ్యయనం నిర్వహించిన అధికారులు, వన్ వే విధానం అమలు సాధ్యాసాధ్యాలను పూర్తిస్థాయిలో పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గతంలో కేబీఆర్ పార్క్ వద్ద అమలు చేసిన వన్ వే వల్ల దాదాపు 6 కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం చేయాల్సి రాగా, ఇక్కడ మాత్రం వాహనదారులకు కేవలం 2 కిలోమీటర్ల మేర మాత్రమే అదనపు ప్రయాణ భారం పడనుంది.ఈ కొత్త ట్రాఫిక్ నిబంధనల వల్ల ఐటీ కారిడార్లో కనీసం 40 శాతం మేర ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. దశలవారీగా చేపట్టనున్న ఈ ప్రణాళికలో



భాగంగా.. తొలుత వారం, రెండు వారాల వ్యవధిలోనే రాయదుర్గం జంక్షన్ పరిసరాల్లో వన్ వే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్లోని మరో కీలక జంక్షన్లోనూ దీనిని విస్తరిస్తారు. ఈ మార్పుల వల్ల ఉద్యోగులకు, సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు సమీపంలోని కార్పొరేట్ కంపెనీలు, వాణిజ్య సంస్థలు, మాల్స్, విద్యాసంస్థల యాజమాన్యాలకు ముందస్తు సమాచారం అందించి వారిని సమాయత్తం చేస్తున్నారు.మరోవైపు, పీక్ అవర్లలో ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించేందుకు ఆర్టీసీతో చేతులు కలిపిన సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు.. వినూత్నంగా కాంట్రా ఫ్లో ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రవేశపెట్టనున్నారు. తీవ్ర రద్దీ ఉండే జేఎన్టీయూ, హఫీజ్పేట్, రాయదుర్గం జంక్షన్లను గుర్తించి, జేఎన్టీయూ నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్కు అలాగే తిరుగు ప్రయాణంలో ఈ బస్సులను నడపనున్నారు. వన్ వే అమలయ్యే రూట్లలో క్లాక్వైజ్ , యాంటీ క్లాక్వైజ్ దిశల్లో ఎలాంటి మధ్యంతర హాల్ట్లు లేకుండా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చేలా వీటిని డిజైన్ చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్టీసీ దాదాపు 20 నుంచి 30 ప్రత్యేక బస్సులను కేవలం ఐటీ ఉద్యోగుల రాకపోకల కోసమే రంగంలోకి దించనుంది.కేవలం వాహనాల కదలికలే కాకుండా.. ప్రధాన రహదారులపై మనుషులు అడ్డదిడ్డంగా దాటడం వల్ల వాహనాల వేగం మందగించి ట్రాఫిక్ జామ్లు ఏర్పడుతున్నాయని అధికారులు గుర్తించారు.

మిల్లర్లూ ధాన్యం బకాయిలు చెల్లించాల్సిందే!

- పెండింగ్ బకాయిల రికవరీ వేగవంతం చేయాలి
- అధికారులకు అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాలు
- బకాయిల వసూళ్లలో జాప్యం వద్దు,నిర్దేశిత లక్ష్యాలు సాధించాలి!
- ప్రతి శుక్రవారం రెవెన్యూ రికవరీపై ప్రత్యేక సమీక్ష!
- బకాయిల వసూళ్ల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ!
- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు,బాధ్యతాయుతంగా పనిచేయాలి!

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త

వనపర్తి జిల్లా న్యూస్ :వనపర్తి జిల్లాలో మిల్లర్ల వద్ద పెండింగ్‌లో ఉన్న ధాన్యం బకాయిల వసూలు ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిలు చెల్లించని మిల్లర్ల నుంచి పెండింగ్ మొత్తాలను కచ్చితంగా రికవరీ చేయాలని స్పష్టం చేశారు.

రికవరీలో జాప్యం వద్దు,లక్ష్యాలు సాధించాలి!

శుక్రవారం వనపర్తి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో



సంబంధిత అధికారులతో ధాన్యం బకాయిల రికవరీపై అదనపు కలెక్టర్ ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం బకాయిల వసూలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. బకాయిలు చెల్లించని మిల్లర్ల నుంచి పెండింగ్ మొత్తాలను కచ్చితంగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రికవరీ ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.

ప్రతి శుక్రవారం రికవరీపై సమీక్ష!

ధాన్యం బకాయిల వసూలు పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రికవరీ ప్రక్రియను గాడిలో పెట్టేందుకు ప్రతి శుక్రవారం రెవెన్యూ రికవరీపై క్రమం తప్పకుండా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.బకాయిల వసూలులో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అధికారుల సమన్వయంతో బకాయిల వసూళ్లు వేగవంతం!

ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, జిల్లా రెవెన్యూ అధికారి రామ్‌రెడ్డి, వివిధ మండలాల తహసీల్దార్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధాన్యం బకాయిలను త్వరితగతిన వసూలు చేసి, రికవరీ లక్ష్యాలను సాధించడంపై అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు...

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఢిల్లీకి కాంగ్రెస్ శ్రేణులు!

- రాహుల్ గాంధీ నేతృత్వంలో మహా ధర్నా మార్చ్
- వనపర్తి నుంచి ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు
- కాంగ్రెస్ బస్సు యాత్రకు జెండా ఊపిన జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య!
- ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా ఢిల్లీ బాట!
- నవంబర్ 1న రాంలీలా మైదానంలో మహా ధర్నా
- ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపు

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో అక్టోబర్ 30 మీ వార్త

వనపర్తి జిల్లా న్యూస్ : ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా.. ఓటు హక్కు కాపాడాలనే నినాదంతో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీ బాట పట్టాయి. ఢిల్లీలో రాహుల్ గాంధీ నేతృత్వంలో నవంబర్



1న రాంలీలా మైదానంలో నిర్వహించనున్న మహా ధర్నా మార్చ్‌లో పాల్గొనేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం తెల్లవారుజామున బస్సుల్లో బయలుదేరారు.

బస్సు యాత్రకు జెండా ఊపిన తిరుపతయ్య...

ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ బస్సు యాత్రను పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్నారు. ఆ ఓటు హక్కుకు ముప్పు వాటిల్లితే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందని అన్నారు.

ఓటు హక్కు పరిరక్షణకు ఉద్యమించాలి!

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తిరుపతయ్య పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు.

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, యాదగిరి వాల్మీకి, నందిపేట తిరుపతయ్య, పలువురు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు అంశాలపై ఢిల్లీలో జరిగే మహా ధర్నా మార్చ్‌లో పాల్గొనేందుకు వనపర్తి కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది...

వర్షాన్ని సైతం లెక్కచేయని జనం, జన సంకల్ప యాత్రకు అపూర్వ స్పందన.

- డంప్ యార్డ్ తరలింపు వరకు పోరాటం కొనసాగుతుంది - ఎంపీ ఈటెల రాజేందర్.

జవహర్ నగర్, అక్టోబర్ 30 (తెలంగాణ గళం ప్రతినిధి):

జవహర్ నగర్ ప్రజల దీర్ఘకాల సమస్య అయిన డంప్ యార్డును తక్షణమే తరలించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహించిన "జవహర్ నగర్ జన సంకల్ప యాత్ర" అత్యంత విజయవంతంగా ముగిసింది. డంప్ యార్డు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కాలనీల ప్రజలు, బీజేపీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బీజేపీ నాయకత్వం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.





వర్షంలోనూ చెదరని దీక్ష - కుర్చీలను గొడుగు చేసుకున్న ప్రజలు:

గురువారం సాయంత్రం జరిగిన ముగింపు సభ సందర్భంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. సభ ప్రారంభమైన కొద్దిసేపటికే భారీ వర్షం కురవడం మొదలైంది. అయినప్పటికీ సభకు హాజరైన ప్రజలు, కార్యకర్తలు ఏమాత్రం వెనకడుగు వేయలేదు, సభా ప్రాంగణం నుంచి కదలలేదు. వర్ష తీవ్రత పెరిగే కొద్దీ సభకు వచ్చిన వారు కూర్చున్న కుర్చీలనే తలపై పెట్టుకుని, వర్షంలో తడుస్తూనే ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు చేస్తున్న ప్రసంగాలను చివరి వరకు శ్రద్ధగా విన్నారు. వారి ఈ అంకితభావాన్ని చూసిన నాయకులు భావోద్వేగానికి గురయ్యారు.



ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటం ఆగదు - ఈటల రాజేందర్:

ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ... "వర్షంలో సైతం కదలకుండా పోరాటానికి మద్దతు తెలిపిన ప్రజల స్ఫూర్తి తమ బాధ్యతను మరింత పెంచింది. బీజేపీ కార్యకర్తల అంకితభావానికి, కట్టుబాటుకు సెల్యూట్ చేస్తున్నాను" అని అన్నారు.

జవహర్ నగర్ డంప్ యార్డు సమస్య వల్ల వేలాది కుటుంబాలు నరకయాతన అనుభవిస్తున్నాయని, దుర్వాసన, కాలుష్యంతో ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి డంప్ యార్డును తరలించే వరకు తమ పోరాటం ఆగదని, అవసరమైతే మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. నాలుగు రోజుల పాటు యాత్రలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు, మద్దతు తెలిపిన ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

ఉత్తరాఖండ్ హెలికాప్టర్ ప్రమాదం విషాదాంతం.. ఆరుగురి మృతి

ఉత్తరాఖండ్‌లో శుక్రవారం ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ దుర్ఘటన విషాదాంతంగా ముగిసింది. బద్రీనాథ్ నుంచి సహస్రధార వెళుతున్న ఓ ప్రైవేట్ హెలికాప్టర్ జోషిమఠ్ సమీపంలోని చాయ్ గ్రామ సమీపంలో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పైలట్‌తో సహా హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్న ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద వార్త అందిన వెంటనే ఉత్తరాఖండ్ పోలీస్, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం ఆర్మీ బృందాలు సంయుక్తంగా రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, మృతుల్లో హెలికాప్టర్ పైలట్ కెప్టెన్ హిమాన్షు సభర్వాల్ (ఢిల్లీ) కాగా, ప్రయాణికులను ప్రతాప, అరుణ్, శంకర్ గౌడ, సుధీర్ కె, హెచ్.ఎస్. నటరాజాగా గుర్తించారు. వీరంతా కర్ణాటకకు చెందినవారని పోలీసులు తెలిపారు.



ప్రమాద స్థలం నుంచి ఆరుగురి మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు ధ్రువీకరించారు. మృతదేహాలను రోడ్డు మార్గం ఉన్న ప్రాంతానికి తరలించే పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

రెండు నిమిషాల్లోనే తెగిన సంబంధాలు

చమోలీ ఎస్పీ సుర్జీత్ సింగ్ పన్వార్ వెల్లడించిన వివరాల ప్రకారం, "ట్రాన్స్ భారత్ ఏవియేషన్" సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ మధ్యాహ్నం 1.12 గంటలకు బద్రీనాథ్ సివిల్ హెలిప్యాడ్ నుంచి బయలుదేరింది. కేవలం రెండు నిమిషాల వ్యవధిలోనే, మధ్యాహ్నం 1.14 గంటల సమయంలో జోషిమఠ్ సమీపంలో హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. హెలికాప్టర్ గాల్లో ఉండగానే అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లడం చూశామని సమీప ప్రాంతాల్లోని స్థానికులు తెలిపారని ఆయన వివరించారు. ఉత్తరాఖండ్ సివిల్ ఏవియేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఖజణూ) కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. హెలికాప్టర్‌తో కమ్యూనికేషన్ తెగిపోవడంతో పాటు, ట్రాకింగ్ సిస్టమ్ నుంచి కూడా అది అదృశ్యమైనట్లు తెలిపింది.

మార్కెట్లో జోరుగా బియ్యం ధరలు



ప్రపంచ ఆహార ధాన్యాల మార్కెట్లో బియ్యం ధరలు ఊపందుకున్నాయి. అంతర్జాతీయంగా డిమాండ్ పెరుగుతుండటం, సరఫరాలో నెలకొన్న అనిశ్చితి వల్ల ప్రపంచ మార్కెట్లో బియ్యం ధరలు హెచ్చవుతున్నాయి. ముఖ్యంగా ప్రపంచంలోనే అగ్రగామి బియ్యం ఎగుమతి దేశమైన భారత్‌లో ధరలు నిలకడగా కొనసాగుతుండగా, మరో ప్రధాన ఎగుమతిదారు వియత్నాంలో ధరలు గత రెండేళ్ల గరిష్ట స్థాయికి సమీపంలో ట్రేడవుతుండటం గమనార్హం.

ధరల పెరుగుదలకు కారణాలు

ఆసియా మార్కెట్లలో వరి సాగుపై వాతావరణ పరిస్థితుల ప్రభావం, రవాణా, లాజిస్టిక్స్ వ్యయాలు పెరగడం వంటి అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా ఫిలిప్పీన్స్, ఆఫ్రికా దేశాలు, పశ్చిమాసియా నుంచి బియ్యానికి దిగుమతి డిమాండ్ స్థిరంగా కొనసాగుతోంది. దీనికి తోడు దేశీయంగా ఖరీఫ్ సీజన్ వరి సాగు విస్తీర్ణం, వర్షపాత సరళిలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా దిగుబడి అంచనాలపై ఆందోళనలు నెలకొన్నాయి. దాంతో భారతీయ మార్కెట్లోనూ ధరలు పెరుగుతున్నాయి.

భారత మార్కెట్, ఎగుమతుల తీరు

ప్రపంచ మార్కెట్లో భారతదేశం తన పోటీతత్వాన్ని కాపాడుకుంటూనే నాణ్యమైన బాస్మతీయేతర, బాస్మతి బియ్యం ఎగుమతులను కొనసాగిస్తోంది. కొత్త పంట మార్కెట్లోకి వస్తున్నప్పటికీ దేశీయంగా మిల్లులు, ఎగుమతిదారుల మధ్య డిమాండ్ కారణంగా ధరలు మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా నాణ్యమైన బియ్యంకు అంతర్జాతీయంగా డిమాండ్ నెలకొనడంతో భారతీయ ఎగుమతిదారులు సానుకూల ధోరణిని కనబరుస్తున్నారు.

వియత్నాంలో సరికొత్త గరిష్టాలు

మరోవైపు, వియత్నాం ఎగుమతి మార్కెట్లోనూ ఇదే రకమైన ట్రెండ్ కనిపిస్తోంది. వియత్నాంకు చెందిన 5% బ్రోకెన్ (కఫా) బియ్యం ధరలు గరిష్ట స్థాయిని తాకుతూ గత రెండేళ్లలో ఎన్నడూ లేని ధర పలుకుతుంది. అక్కడి స్థానిక కరెన్సీ ఒత్తిళ్లు, ఎగుమతుల వేగం మందగించడం, అంతర్జాతీయ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరుగుతుండటంతో వియత్నాం రేట్లు పైకి కదిలాయి.

టీమిండియాకు బిగ్ షాక్..
న్యూజిలాండ్ సిరీస్‌కు స్టార్ పేసర్ ఔట్!



న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌కు ముందు టీమిండియాకు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. తొడ కండరాల గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడంతో అతడిని జట్టు నుంచి తప్పిస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన పూర్తి ఫిట్‌నెస్ సాధించడానికి మరికొంత సమయం పడుతుందని వెల్లడించింది. వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్ సందర్భంగా ప్రసిద్ధ్ కృష్ణ తొడ కండరాలకు గాయమైంది. అప్పటి నుంచి అతడు కోలుకుంటున్నాడు. అయితే మ్యాచ్‌లు ఆడేందుకు అవసరమైన బౌలింగ్ భారాన్ని తట్టుకునే స్థాయికి ఇంకా చేరుకోలేదు. దీంతో న్యూజిలాండ్‌తో ఐదు వన్డేల సిరీస్‌లో అతడికి అవకాశం లేకుండా పోయింది.

భారత్-ఏ జట్టుతో మ్యాచ్ ప్రాక్టీస్

ప్రసిద్ధ్ కృష్ణ త్వరలోనే భారత్-ఏ జట్టుతో కలవనున్నాడు. న్యూజిలాండ్-ఏతో జరిగే చివరి నాలుగు రోజుల మ్యాచ్‌లో ఆడే అవకాశం ఉంది. అయితే ఇందుకోసం ముందుగా 'రిటర్న్ టు ప్లే' (ఆర్‌టీపీ) ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి. ఈ మ్యాచ్ ద్వారా ప్రాక్టీస్ పొందడంతో పాటు టెస్టు సిరీస్‌కు సిద్ధమయ్యే అవకాశం ఉంటుంది.

సిరాజ్, నితీశ్ రెడ్డికి కొత్త బాధ్యతలు

మరో పేసర్ మహమ్మద్ సిరాజ్ అక్టోబర్ 31 నుంచి ప్రారంభమయ్యే రెండో నాలుగు రోజుల మ్యాచ్ కోసం భారత్-ఏ జట్టుతో చేరనున్నాడు. ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి మాత్రం నవంబర్ 4న జరిగే తొలి వన్డేలో భారత్ తరఫున ఆడతాడు. ఆ తర్వాత భారత్-ఏ జట్టుతో కలుస్తాడు. నవంబర్ 19 నుంచి ప్రారంభమయ్యే రెండు టెస్టుల సిరీస్‌కు ఆటగాళ్లను సిద్ధం చేయడంలో భాగంగా ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

ముంబై ఇండియన్స్ భారీ మార్పు

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ తమ కోచింగ్ సిబ్బందిలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. భారత మాజీ స్టార్ క్రికెటర్ రాబిన్ ఊతప్పను తమ కొత్త బ్యాటింగ్ కోచ్‌గా నియమించినట్లు ప్రకటించింది. ఇప్పటివరకు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్న కీరన్ పొలార్డ్‌కు హెడ్ కోచ్‌గా ప్రమోషన్ లభించడంతో, ఆ స్థానంలోకి ఊతప్పను తీసుకువచ్చింది. గత ఐపీఎల్ 2026 సీజన్‌లో 14 మ్యాచ్‌లలో కేవలం 4 విజయాలు సాధించి తొమ్మిదో స్థానంలో నిలిచిన నేపథ్యంలో ముంబై యాజమాన్యం ఈ ప్రక్షాళన చర్యలు చేపట్టింది. కొన్ని రోజుల క్రితమే శ్రీలంక దిగ్గజం మహేల జయవర్ధనే స్థానంలో కీరన్ పొలార్డ్‌ను హెడ్ కోచ్‌గా నియమించిన ముంబై, ఇప్పుడు పూర్తిస్థాయిలో కొత్త బృందాన్ని సిద్ధం చేసింది. రాబిన్ ఊతప్ప నియామకాన్ని సోషల్ మీడియాలో ప్రకటిస్తూ.. "ఆటపై అద్భుతమైన అవగాహన, యువ ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేసే స్పష్టత ఉన్న రాబిన్‌కు తిరిగి స్వాగతం" అని ముంబై ఇండియన్స్ పేర్కొంది. ఊతప్ప 2008లో జరిగిన తొలి ఐపీఎల్ సీజన్‌లో ముంబై తరఫున ఆడటం విశేషం. ఈ మార్పుల్లో భాగంగా బౌలింగ్ కోచ్‌గా న్యూజిలాండ్ మాజీ పేసర్ మిచెల్ మెక్‌క్లెనగన్‌ను, ఫీల్డింగ్ కోచ్‌గా టి. దిలీప్‌ను, డెవలప్‌మెంట్ బౌలింగ్ కోచ్‌గా ధవళ్ కులకర్ణిని నియమించారు.

జనవరి 25 నుంచి జనగణన

భారతదేశ వ్యాప్తంగా 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనగణన మొదలవుతుందని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. అయితే ఎన్నికలు జరిగే ఉత్తరప్రదేశ్, మణిపుర్, గోవా, పంజాబ్, ఉత్తరాఖండ్‌లో జనగణన ఉండదని స్పష్టం చేసింది. అలాగే మంచు కురిసే జమ్మూకశ్మీర్, లద్దాఖ్, హిమాచల్‌ప్రదేశ్‌లోనూ జనగణన ఉందని పేర్కొంది. భారత రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీఐ), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ జారీ చేసిన ప్రకారం, జనాభా గణనకు రిఫరెన్స్ తేదీగా 2027 మార్చి 1 అర్ధరాత్రి 12 గంటలుగా నిర్ణయించారు. ఆర్‌జీఐ ప్రకారం, జనగణన ప్రక్రియలో భాగంగా 2027 మార్చి 1 నుంచి మార్చి 5 వరకు 'సవరణ దశ' (రివిజినల్ రౌండ్) ఉంటుంది. ఇంటింటికీ తిరిగి జనాభాను లెక్కించే ప్రక్రియ ప్రారంభం కావడానికి ముందు, అంటే 2027 జనవరి 10 నుంచి జనవరి 24 వరకు ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే (సెల్ఫ్-ఎన్యూమరేషన్) అవకాశం కల్పిస్తారు.

రెండు దశల్లో గణన

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత జరుగుతున్న 8వ జనగణన ఇది. దీనిని రెండు దశల్లో నిర్వహిస్తారు. మొదటిది గృహాల జాబితా తయారీ, గృహ గణన, రెండోది జనాభా లెక్కింపు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగాల్సిన ఈ ప్రక్రియ ఈసారి కాస్త లేటయ్యింది. వాస్తవానికి జగగణన 2021లోనే జరగాల్సి ఉండగా, కోవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఈ భారీ జనాభా గణన ప్రక్రియ కోసం కేంద్ర మంత్రివర్గం రూ.11,718 కోట్లు కేటాయించింది. వాస్తవానికి, గతంలోనే మణిపూర్‌లో 2027 జనాభా గణనకు సంబంధించి గృహాల జాబితా తయారీ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు =+× జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. భారతదేశంలో చివరిసారిగా 2011లో జనాభా గణన జరిగింది. అప్పుడు దేశ జనాభా 121 కోట్లుగా నమోదైంది; ఇందులో 62.32 కోట్ల మంది పురుషులు, 58.75 కోట్ల మంది మహిళలు ఉన్నారు. ఆ సమయంలో దేశంలో 24.95 కోట్ల కుటుంబాలు ఉన్నాయి

ఆఖరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తూనే ఉంటా

దేశానికి అన్నదాతలే మూల స్తంభాలని, తన చివరి శ్వాస వరకు ప్రజా సేవలో పునరంకితమవుతానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుజరాత్‌లోని బనాస్కాంత జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా 'భారత్ బోవైన్ బ్రీడింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్'ను ప్రధాని ప్రారంభించారు. దీంతో పాటు రూ.14,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం నిర్వహించిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడారు. 'నా జీవితంలో చివరి క్షణం వరకు ప్రజల సేవలోనే నిమగ్నమై ఉంటాను. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తికి, కుటుంబంలోని ఏ తరంలోనూ కనీసం పంచాయతీ సర్పంచ్‌గా కూడా ఎవరూ పనిచేయని నేపథ్యం ఉన్న నాకు, మీరు మొదట గుజరాత్‌కు, ఆ తదనంతరం భారతావనికి సేవ చేసే గొప్ప బాధ్యతను, అవకాశాన్ని అప్పగించారు. నేను సాధించిన ప్రతి విజయానికి, పొందిన ప్రతి పురోగతికి మూలం దేశ ప్రజలే. ఈ దేశ ప్రజల రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. జీవితాంతం వారికి రుణపడి ఉంటాను' అని మోదీ అన్నారు.

విపత్తుల వేళ దుష్ప్రచారం

పశ్చిమాసియాలో తలెత్తిన ఉద్రిక్తతలు, అంతర్జాతీయ ప్రతికూల పరిస్థితుల వేళ ప్రతిపక్షాలు అనుసరిస్తున్న వైఖరిపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశం ఏదైనా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నప్పుడు ఆనందించే మనస్తత్వం ఉన్న కొందరు వ్యక్తులు మన మధ్యే ఉన్నారని మోదీ విమర్శించారు. పశ్చిమాసియాలో యుద్ధం తలెత్తిన సమయంలో దేశంలో తీవ్రస్థాయిలో ఎరువుల కొరత ఏర్పడుతుందని, వంటగ్యాస్ సరఫరా నిలిచిపోతుందంటూ కావాలని పుకార్లు సృష్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే ఏకైక లక్ష్యంగా ఈ అసత్య ప్రచారాలు చేశారని దుయ్యబట్టారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు ఆకాశాన్నంటినప్పటికీ, ఆ ధరల భారాన్ని భారతీయ రైతులపై పడకుండా కేంద్ర ప్రభుత్వం ఆ ఖర్చును భరించిందని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడా ఎరువులు, గ్యాస్ కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "దేశంలోని ప్రతి రైతు, యువకుడు, ఆడబిడ్డ 'వికసిత భారత్' నిర్మాణ సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. కానీ దురదృష్టవశాత్తూ ఇది కొందరికి నచ్చటం లేదు. దేశం కష్టాల్లో ఉంటే చూడాలనుకునే వాళ్లు దేశంపైకి ఏదైనా ఆపద వస్తే వారికి ఎంతో ఆనందం. ఇరాన్, గల్ఫ్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధమే దీనికి తాజా ఉదాహరణ. ఈ యుద్ధాన్ని ఎదుర్కొనేందుకు భారత్ సమైక్యంగా సన్నద్ధమవుతుంటే.. వీళ్లు మాత్రం వదంతులు వ్యాప్తి చేయడంలో బిజీగా ఉన్నారు. కావాలనే తప్పుడు ప్రచారాలు సృష్టించారు. రైతులకు ఎరువులు దొరకవని భయపెట్టారు. కృత్రిమంగా క్యూలైన్లు సృష్టించి వాతావరణాన్ని చెడగొట్టారు. ఇకపై గ్యాస్ సిలిండర్లు దొరకవని మహిళలను భయపెట్టారు. దేశంలో అశాంతి, గందరగోళం సృష్టించడమే వారి లక్ష్యం"

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రధాని పునరుద్ఘాటించారు. దేశంలోని చిన్న, సన్నకారు రైతులకు ఆసరాగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 'పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి' పథకం ద్వారా రూ. 4.5 లక్షల కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేసిందని వివరించారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడం, పశుసంవర్ధక రంగాన్ని ప్రోత్సహించడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నూతన ఉత్తేజం అందిస్తున్నామని తెలిపారు. బనాస్కాంత జిల్లా వ్యవసాయ, సహకార రంగాల్లో సాధించిన ప్రగతిని ప్రధాని ప్రత్యేకంగా మోదీ కొనియాడారు. ఇక్కడి రైతుల శ్రమ, పట్టుదల దేశానికే ఆదర్శమని చెప్పారు. బనాస్కాంత ప్రాంతంలో పండే బంగాళాదుంపలు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ఇక్కడి రైతు వద్దకు వచ్చి 'మేము బంగాళాదుంపల నుంచి బంగారం తయారు చేసి ఇస్తాం' అని చెప్పే ధైర్యం ఎవరూ చేయలేరన్నారు. ఎందుకంటే, తమ కష్టంతో బంగాళాదుంపల ద్వారా బంగారాన్ని ఎలా పండించాలో ఇక్కడి రైతులకు బాగా తెలుసని చెప్పారు.

కృష్ణ-గోదావరి బేసిన్ వివాదంపై సుప్రీం కీలక నిర్ణయం

కృష్ణా- గోదావరి (కేజీ) బేసిన్ గ్యాస్ వివాదానికి సంబంధించి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇతరుల మధ్య ఉన్న కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు వివాదానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్‌ను ఏకైక మధ్యవర్తిగా నియమించింది. ఈ మధ్యవర్తిత్వానికి అన్ని పక్షాలు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చాయని వెల్లడించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ఇతర న్యాయమూర్తులు జస్టిస్ జోయ్?మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎమ్. పంచోలిలతో కూడిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ నియామకాన్ని ప్రకటించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం పంచోలీలతో కూడిన ధర్మాసనం ముందుకు కేజీ బేసిన్ గ్యాస్ తరలింపు కేసు విచారణకు వచ్చింది. ఈ వివాదానికి సంబంధించి అన్ని పక్షాలు ఒక ఆచరణాత్మక పరిష్కారాన్ని కనుగొనలేకపోయాయన్న సమాచారం ధర్మాసనం దృష్టికి చేరింది. ఈ కేసులో రిలయన్స్ ఇండస్ట్రీస్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. 'ఈ వివాదాన్ని కోర్టు వెలుపల పరిష్కరించుకోగలమేమో చూద్దాం. ఈ కేసులో మీరు (సుప్రీంకోర్టునుద్దేశించి) ఎవరిని మధ్యవర్తిగా నియమించాలనుకుంటే వారిని నియమించండి' అని సిబల్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ధర్మాసనం స్పందించింది. కేజీ బేసిన్ వివాదానికి సంబంధించి మధ్యవర్తిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ పేరును ప్రతిపాదించింది. ఆమెకు ఉన్న కమర్షియల్ లిటిగేషన్ బ్యాక్‌గ్రౌండ్, పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని ఇరు పక్షాలు పరిష్కారం కోసం ప్రయత్నించాలని పిలుపునిచ్చింది. అలాగే ఇరుపక్షాలు సూచించిన ఇద్దరు నిపుణుల సహాయాన్ని తీసుకోవాలని మధ్యవర్తిని కోరతామని పేర్కొంది.

'వివాద పరిష్కారంలో మధ్యవర్తికి పూర్తిగా సహకరిస్తాం'

మరోవైపు, కేజీ బేసిన్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. తాము మధ్యవర్తికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇరు పక్షాలు మధ్యవర్తి ముందు తమ ప్రజెంటేషన్ ఇవ్వొచ్చని అన్నారు. మధ్యవర్తి ముందు పక్షాలు తమ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా కొంత సమయం కేటాయించాలని ధర్మాసనాన్ని కోరారు.

కాళ్ళకల్ గ్రామంలో దేవాలయాలకు సంబంధించిన దేవాలయాల భూముల విషయంలో గ్రామస్తులు పాలకవర్గ సభ్యులు ఒక నిర్ణయానికి రావాలని ఆవేదన చేస్తున్న గ్రామస్తులు.

మనోహరాబాద్ అక్టోబర్ 30 మన మీ వార్త ప్రతినిధి.

మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో అతి పురాతనమైన దేవాలయం స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయానికి సంబంధించిన 12 గుంటలు గల కోనేరు పక్కన రెండు పెద్ద గన్నేరు చెట్లు ఏమయ్యాయి

కోనేరుకువెళ్లే దారి ఉందా.?

ఒకసారి పాలకవర్గ సభ్యులు మరియు పెద్దవారు వెళ్లి గమనించి దానికి దారి మార్గం చూడగలరని అలాగే కోనేరు కట్ట ఏమైందని రాజిరెడ్డి తోట నుండి శివారు వరకు బండ మైలారం తిమ్మమ్మ చెరువులోకి వెళ్లే నీటి కట్టు కాలువ ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఉందో గమనించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. కొందరు గ్రూపులో పెట్టడంతో వెంటనే స్పందించిన పాలకవర్గ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు శివాలయం వెనుక కొత్తగా వెంచర్ పనులు చేస్తున్న సమయంలో గ్రామస్తులు అందరు వెళ్లి అక్కడ టెంటు వేసి భోజనాలు ఏర్పాటు చేసి దేవాలయానికి భూమి ఎక్కడ నుంచి ఎక్కడ వరకు ఉండాలి అని భూమి కబ్జా చేయించిన రియల్ ఎస్టేట్ వ్యాపారులకు గుర్తు చేశారు. గ్రామస్తులు ఇప్పటికైనా శివాలయం వెనుక వేసిన ఫ్రీ కాస్ట్ మొత్తం తొలగించి దేవాలయానికి ఆ యొక్క భూమి గ్రామపంచాయతీలో మాట్లాడి వెంచర్ నుండి రావాల్సిన 10% భూమి ఎక్కడ వదిలారు గమనించి దేవాలయానికి అనుకూలంగా ఉండే భూమిని తీసి దేవాలయానికి బాధ్యత పాలకవర్గానికి గుర్తు చేశారు.

జాతీయ రహదారిపై ఉన్న బంగారమ్మ దేవాలయానికి సంబంధించిన భూమి విషయంలో జాతీయ రహదారి వెడల్పు కోసం దేవాలయాన్ని వెనుక భాగంలో నిర్మిస్తామని ఎవరెవరు ఏమి తీసుకున్నారో వారిని ఆ అమ్మవారి చూసుకోవాలని కొందరు శాపనార్థాలు పెట్టారు. ఆ దేవాలయానికి సంబంధించిన భూమి





విషయంలో యజమానితో మాట్లాడి ఆయన వినకపోవడంతో అందరు ఒక గురుస్వామి అయ్యప్ప దేవాలయానికి భూమి పూజ చేశారు మరో కరు అక్కకు గుడి ఆకారంలో టెంపర్వరిగా నిర్మించారు. మరొకరు అమ్మవారికి ఐదు సంవత్సరాలకు చేసే పండుగ ఆలయ సృష్టికర్త బలరాం ఆధ్వర్యంలో కనిగిరి లింగం ఆధ్వర్యంలో నిర్వహించారుఇప్పటివరకు ఆ అమ్మవారికి నిత్య పూజలు తప్ప ఐదు సంవత్సరాలకు చేసే అతిపెద్ద జాతర చేయకపోవడం వలన అమ్మవారి ఆగ్రహంతో జాతీయ రహదారిపై కాలకల్ నుండి జీడిపల్లి వరకు ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు గుర్తు చేస్తున్నారు. అక్కడ వారు నిర్మించిన ప్రహరీ గోడను తొలగించినందుకు ఎంతమంది పై కేసులు అయ్యాయన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే జాతీయ రహదారి పక్కన ఉన్నందున అక్కడ నిత్య పూజలు జరుగుతు వచ్చి పోయే వారికి అమ్మవారు కొంగుబంగారమై భక్తులకు జాతీయ రహదారిపై వెళ్లే వివిధ రాష్ట్రాల ప్రజలకు కృపాకటాక్షాలతో అంచలంచెలుగా ఎదుగుతుందని అక్కడ అప్పటినుండి దొంగతనాలు జరిగిన ప్రశ్నించేవారు లేరు మరియు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సరైన దర్యాప్తు చేయక దొంగలను పట్టుకునే విషయంలో పోలీసులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కంచె చేను మేస్తే కాసేది ఎవరు.

అనే విధంగా ఆ దేవాలయం వద్ద జరుగుచున్నదని మన గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలపై అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో దేవాలయాల ఉత్సవ కమిటీ వేసి దేవాలయాలపై రాజకీయ నాయకులు రాజకీయం చేయవద్దని ఉత్సవాల సమయంలో ముఖ్య అతిథులను ఆహ్వానించి ఫోటోలకు తప్ప దేవాలయాలపై అభివృద్ధి అన్ని దేవాలయాలకు నిత్య పూజలు చేయించే విధంగా ఊరందరు ఒక నిర్ణయానికి రావాలని పలువురు కోరుచున్నారు. అన్ని కులాలకు అతీతంగా కుల సంఘాల వారు ఈ యొక్క కమిటీలో మెంబర్లుగా ఉంటు దేవాలయాల అభివృద్ధికి అందరి సలహా సూచనలు ఉండాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయవలసిందిగా గ్రామస్తులు అందరి సమక్షంలో నిర్ణయించాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

కులం మతం ప్రాంతం అనే భేదం లేకుండా అందరు ఒక నిర్ణయం తీసుకొని అతి పురాతనమైన దేవాలయాలు స్వయంభు లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం, రామలింగేశ్వర స్వామి దేవాలయం, కాలకంటేశ్వర దేవాలయం (గుడిగడ్డ) మరియు వీర హనుమాన్ దేవాలయం, ఈ దేవాలయాలపై పునరావస్తు శాఖ వారిని పిలిపించి వాటి వివరాలను పరిశీలించిన తర్వాత తదుపరి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని పలువురు కోరుచున్నారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు సమరశంఖం!

- హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి,టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్
- జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యం
- వనపర్తి జిల్లాలో 409 మందికి అక్రిడిటేషన్ కార్డులు
- అక్రిడిటేషన్ ఉన్నాలేకపోయినా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి
- హెల్త్ కార్డులు, మండల కేంద్రాల్లో ప్రెస్ క్లబ్బుల ఏర్పాటుకు కృషి

ఉమ్మడి మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 30 మీ వార్త

వనపర్తి జిల్లా, రేవల్లి మండల న్యూస్ : జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని టీయూడబ్ల్యూజే, ఐజేయూ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధుగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రేవల్లి మండల కేంద్రంలో వనపర్తి జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మధుగౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం సాధించేందుకు సంఘటిత పోరాటాలే మార్గమని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులకు సొంత ఇంటి స్థలం లేకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు.



జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

అక్రిడిటేషన్ ఉన్నా... లేకపోయినా అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి!

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో అక్రిడిటేషన్ కార్డును మాత్రమే ప్రామాణికంగా తీసుకోకుండా, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని జర్నలిస్టులు కోరుతున్నారు. అక్రిడిటేషన్ కార్డులు ఉన్నవారితో పాటు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు అందిస్తున్నప్పటికీ అక్రిడిటేషన్ పొందని జర్నలిస్టులను కూడా ప్రభుత్వం గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అక్రిడిటేషన్ లేకపోవడం వల్లే అర్హులైన జర్నలిస్టులు ఇళ్ల స్థలాల ప్రయోజనం కోల్పోకూడదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హతలను పరిశీలించి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరుతున్నారు. జర్నలిజాన్ని వృత్తిగా కొనసాగిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న జర్నలిస్టులందరికీ సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించాలని అభిప్రాయపడుతున్నారు. ఈ అంశాన్ని జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన ప్రధాన డిమాండ్‌గా పరిగణించి, ఇళ్ల స్థలాల సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

వనపర్తి జిల్లాలో 409 మందికి అక్రిడిటేషన్ కార్డులు...

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వనపర్తి జిల్లాలోనే అత్యధికంగా 409 మంది జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించడంలో జిల్లా కమిటీ చేసిన కృషి అభినందనీయమని మధుగౌడ్ పేర్కొన్నారు. ఇంకా కార్డులు పొందని అర్హులైన జర్నలిస్టులకు కూడా కార్డులు అందేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రాల్లో ప్రెస్ క్లబ్బుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

హక్కుల సాధనకు యూనియన్ అండ...

జిల్లా అధ్యక్షుడు మాధవరావు మాట్లాడుతూ... జర్నలిస్టులు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ ఐక్యంగా ఉండాలని, వారి హక్కుల సాధనకు యూనియన్ అండగా ఉంటుందని అన్నారు. ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ప్రశాంత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు, అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించే తత్వాన్ని జర్నలిస్టులు అలవర్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి రాజు, కోశాధికారి మన్యం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు అంజి, సీనియర్ జర్నలిస్టులు నాగేంద్రంచారి, శ్రీనివాసరావు, తైలం అరుణ్, బాలవర్ధన్, బాలరాజు, హరీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఇళ్ల స్థలాల సాధనతో పాటు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై చర్చించారు...

అమెరికన్ల ఉద్యోగాలు విదేశీయులకు ఇస్తే ఊరుకోం.. కంపెనీలకు వాన్స్ వార్నింగ్

వాషింగ్టన్ విదేశీ కార్మికుల నియామకంలో వీసా మోసాలపై చర్యలు తీసుకుంటామన్న వాన్స్‌అమెరికన్లను తొలగించి విదేశీయులను నియమించే కంపెనీలను లక్ష్యంగా చేసుకున్నామని వెల్లడితయారీ రంగంలో 670 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటనఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావంయువతకు ఇళ్లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామని వెల్లడిఅమెరికన్ల ఉద్యోగాలను విదేశీ కార్మికులకు కట్టబెట్టే కంపెనీలపై చర్యలు తీసుకుంటామని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ స్పష్టం చేశారు. వీసా మోసాలకు పాల్పడే సంస్థలు, అమెరికా ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే కంపెనీల యాజమాన్యాలే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. టెక్సాస్‌లోని వెదర్‌ఫోర్డ్‌లో ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ సార్వభౌమాధికారం అంటే అమెరికా పౌరుల ప్రయోజనాలను కాపాడటమేనని వాన్స్ అన్నారు. అమెరికా ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో విదేశీ కార్మికులను నియమించే సంస్థలపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఏయే కంపెనీలపై దర్యాప్తు జరుగుతోంది? ఏ వీసా కేటగిరీకి సంబంధించి అక్రమాలు జరిగాయి? అనే వివరాలను ఆయన వెల్లడించలేదు. అమెరికా కార్మికులకు మేలు చేసేలా వాణిజ్య విధానాలను రూపొందిస్తున్నామని వాన్స్ చెప్పారు. దేశంలో కొత్తగా 670 బిలియన్ డాలర్ల తయారీ రంగ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఓడరేవులు, చమురు శుద్ధి కేంద్రాలు, కర్మాగారాల విస్తరణతో స్థానికంగా ఉద్యోగాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ అభివృద్ధిలో టెక్సాస్ కీలక పాత్ర పోషిస్తోందని



అన్నారు. యువత సొంత ఇల్లు కొనుగోలు చేయగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని వాన్స్ తెలిపారు. వాల్‌స్ట్రీట్ సంస్థలు, విదేశీ పెట్టుబడిదారులు ఇళ్ల కొనుగోళ్లపై చూపే ప్రభావాన్ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. టిప్స్ ద్వారా వచ్చే ఆదాయం, అదనపు పని గంటల వేతనాలు, సీనియర్లకు పన్ను ఉపశమనం కల్పించే చర్యలను ప్రస్తావించారు. చిన్నపిల్లలున్న కుటుంబాలకు ప్రయోజనాలు పెంచడంపైనా మాట్లాడారు. యువత సొంత ఇళ్లు కొనుక్కొని, కుటుంబాలను ఏర్పరచుకుని, స్థిరమైన ఉద్యోగాలతో జీవించే పరిస్థితులు రావాలని వాన్స్ ఆకాంక్షించారు. తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. మందులు కొనాలా? ఆహారం కొనాలా? అని ఆలోచించాల్సిన పరిస్థితులు తన కుటుంబంలో ఉండేవని చెప్పారు. సామాన్య కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడం ప్రభుత్వ బాధ్యతగా అభివర్ణించారు. కెన్ పాక్స్‌టన్ అమెరికా సెనేట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాన్స్ ఈ సభలో పాల్గొన్నారు. ఉద్యోగాలు, సరిహద్దు భద్రత, ఇంధన ఉత్పత్తి, జీవన వ్యయాల తగ్గింపును ప్రస్తావిస్తూ రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరారు.

మియాపూర్ 550 ఎకరాలపై కేసీఆర్ కన్ను!



-మొదటిపేజీ తరువాయి

సంబంధిత అధికారులు కూడా అరెస్టయ్యారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించామని, సుప్రీంకోర్టులో బలమైన వాదనలు వినిపించి రూ.50 వేల కోట్ల విలువైన ఆస్తిని కాపాడగలిగామని పేర్కొన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు.

వేలం వేసి ప్రజా సంక్షేమానికి..

మియాపూర్ భూములను అవసరమైతే వేలం వేసి వచ్చిన నిధులను దళిత, బహుజన వర్గాల సంక్షేమానికి ఖర్చు చేస్తామని సీఎం ప్రకటించారు. గతంలో ఎంపీగా ఉన్న సమయంలో భూకబ్జాలపై పోరాడినందుకు తనను జైలుకు పంపించారని గుర్తుచేశారు. భూముల విక్రయం ద్వారా వచ్చే ఆదాయాన్ని నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని, దీనిపై మంత్రివర్గంలో చర్చిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు చెప్పారు.

పలు ప్రాంతాల్లో భూముల పరిరక్షణ

కంచ గచ్చిబౌలి, మామిడిపల్లి భూముల విషయంలో న్యాయపోరాటం చేసి ప్రభుత్వ భూములను రక్షించామని సీఎం తెలిపారు. గుర్రంగూడలో అటవీ భూముల ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకున్నామని, మంచిరేవులలో 143 ఎకరాల భూమిని కూడా కాపాడామని పేర్కొన్నారు. ఆ భూమిలో ప్రస్తుతం పోలీసుల పిల్లల కోసం పాఠశాల నిర్మించినట్లు వివరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 400 ఎకరాల అటవీ భూమిని బీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కు అప్పగించారని ఆరోపిస్తూ, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్‌లో 150 ఎకరాలను అటవీ ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.

హరీశ్‌రావు బంధువుపై ఆరోపణలు

మాజీ మంత్రి హరీశ్‌రావు మామ హనుమంతరావు భూముల ఆక్రమణకు పాల్పడ్డారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సంబంధిత భూముల సర్వేకు అధికారులు ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారని, కోర్టు నుంచి స్టే తీసుకొచ్చారని విమర్శించారు. భూ ఆక్రమణలపై శాసనసభలో చర్చకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.


పద్మాలయ, ల్యాంకో భూములపై ప్రశ్నలు

ఉమ్మడి రాష్ట్రంలో పద్మాలయ స్టూడియో, ల్యాంకో భూములపై కేసులు వేసిన కేసీఆర్, హరీశ్‌రావులు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని ఎందుకు స్వాధీనం చేసుకోలేదని సీఎం ప్రశ్నించారు. గతంలో కేసులు వేసిన వారితోనే ఆ తర్వాత రాజకీయంగా సన్నిహితంగా వ్యవహరించారని ఆరోపించారు. మియాపూర్ భూముల విషయంలో ఇకనైనా వివాదాలు సృష్టించడం మానుకోవాలని సూచించారు. భూ ఆక్రమణలపై చర్చించేందుకు బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు.

ప్రభుత్వ భూములుగా రికార్డుల్లో నమోదు

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మియాపూర్‌లోని సర్వే నంబర్లు 100, 101లో ఉన్న భూములను పరిశీలించారు. ఈ భూములు హెచ్ఎండీఏ అధీనంలోనే ఉన్నాయని తెలిపారు. ఇప్పటికే 400 ఎకరాలకు ఫెన్సింగ్ ఏర్పాటు చేశామని, మిగిలిన ప్రాంతంలోనూ త్వరలో పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. సెటిల్‌మెంట్ రికార్డుల ప్రకారం ఈ భూములు ప్రభుత్వ భూములుగా నమోదై ఉన్నాయని వివరించారు. 1949లోనే జాగీర్దార్ నుంచి ప్రభుత్వానికి భూములు సంక్రమించాయని పేర్కొన్నారు. 1995లో ప్రారంభమైన వివాదం సుమారు 23 ఏళ్ల పాటు న్యాయస్థానంలో కొనసాగిందని తెలిపారు. అవసరమైన రికార్డులను కోర్టుకు సమర్పించడం వల్లే భూములను తిరిగి పొందగలిగామని చెప్పారు. సర్వే నంబర్ల పరిధిలో ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రతి పల్లెకు సమగ్ర అభివృద్ధి ప్రణాళిక!



-మొదటిపేజీ తరువాయి

పాటు రాబోయే ఐదేళ్లకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రణాళిక రూపకల్పనలో పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారుల బాధ్యతలను నిర్దేశించింది. తప్పుడు సమాచారం ఇచ్చినా, వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచినా చర్యలు తప్పవని స్పష్టం చేసింది.

జీపీఎస్ఏపీ తయారీకి మార్గదర్శకాలు

గ్రామాల స్వయం సమృద్ధి, సమగ్ర వికాసమే లక్ష్యంగా పంచాయతీరాజ్ శాఖ నిబంధనలను ఖరారు చేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పంచాయతీరాజ్ చట్టం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, తెలంగాణ రైజింగ్--2047కు అనుగుణంగా ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించనున్నారు. ఈ ప్రణాళికను మూడు విభాగాలుగా శాస్త్రీయ పద్ధతిలో సిద్ధం చేయాలని ప్రభుత్వం సూచించింది.

మూడు భాగాలుగా అభివృద్ధి ప్రణాళిక

మొదటి భాగంలో గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులు, అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కొనసాగుతున్న అభివృద్ధి పనుల వివరాలను పొందుపరుస్తారు. రెండో భాగంలో రాబోయే మూడు నుంచి ఐదేళ్లలో గ్రామానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను సమగ్ర దృక్పథంతో రూపొందిస్తారు. గత ఆర్థిక సంపత్సర నిధులు, ప్రస్తుత ఏడాది ఆదాయ, వ్యయాలను పరిగణనలోకి తీసుకుంటారు. మూడో భాగంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టాల్సిన పనులు, వాటి నెలవారీ లక్ష్యాలు, పురోగతిని నమోదు చేస్తారు. గ్రామ అవసరాలు, ప్రజల ప్రాధాన్యతల ఆధారంగా పనులను ఎంపిక చేస్తారు.

ప్రతి గ్రామానికి ప్రత్యేక వెబ్‌సైట్

ప్రణాళిక తయారీ కోసం పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలి. ఉపాధి స్థితి, గృహ వసతి, భూమిలేని నిరుపేద కూలీలు, బలహీన వర్గాలు, పశు సంపద, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలి. సేకరించిన సమాచారంతో ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించడంతోపాటు ప్రతి నెలా ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి. ప్రతి గ్రామపంచాయతీకి ప్రత్యేక వెబ్‌సైట్ ఏర్పాటు చేయడంతో పాటు అభివృద్ధి పనుల పర్యవేక్షణకు డాష్‌బోర్డులను అందుబాటులోకి తీసుకురానున్నారు.

తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు

గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది అడిగిన వివరాలను తప్పనిసరిగా అందించాలి. ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చినా, వివరాలను దాటవేసినా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. నమోదయ్యే వివరాల్లో పొరపాట్లు లేకుండా చూసే బాధ్యతను మండల స్థాయి ఇంజినీరింగ్, ఉపాధి హామీ, సెర్ప్, పంచాయతీరాజ్ అధికారులకు అప్పగించింది.

సమావేశాల్లో తొలి ఎజెండాగా జీపీఎస్ఏపీ

గ్రామపంచాయతీ పాలకవర్గాల నెలవారీ సమావేశాల్లో జీపీఎస్ఏపీ పురోగతిపైనే మొదటి ఎజెండాగా చర్చించాలని ప్రభుత్వం ఆదేశించింది. సర్పంచ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు క్షేత్రస్థాయి ఉద్యోగులంతా తప్పనిసరిగా హాజరుకావాలి. కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు ప్రణాళిక అమలును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ పల్లెల అభివృద్ధిని పర్యవేక్షించాలి. ఈ విధానం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపాలను అధిగమించి, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.

వేగంగా హైస్పీడ్ కారిడార్లు

-మొదటిపేజీ తరువాయి

కొన్ని మార్పులను సూచిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. కేంద్రం అలైన్‌మెంట్‌ను ఆమోదించిన వెంటనే భూసేకరణ ప్రారంభిస్తామని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త రైలు మార్గాలకు మంజూరు కోరుతూ..

వికారాబాద్--కృష్ణా కొత్త రైల్వే లైన్‌కు వెంటనే అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి కోరారు. వికారాబాద్ జిల్లా టేకల్‌కోడ్ పరిసరాల్లో భారీ సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని, ఈ ప్రాంతాన్ని సిమెంట్, టెక్స్‌టైల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని వివరించారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) చుట్టూ రీజినల్ రింగ్ రైలు మార్గాన్ని అలైన్‌మెంట్ చేయాలని సూచించారు. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ రవాణా మెరుగుపడటంతో పాటు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

పలు బైపాస్ లైన్లకు ప్రతిపాదనలు

డోర్నకల్--గద్వాల, కల్వకుర్తి--మాచర్ల, కాచిగూడ--జగ్గయ్యపేట, పటాన్‌చెరు--ఆదిలాబాద్, బోధన్--లాతూర్, అక్కన్నపేట బైపాస్ రైల్వే లైన్లను మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

మహబూబాబాద్ సమీపంలో డిపో ఏర్పాటు చేయాలి

దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేయనున్న మెగా కోచింగ్, ఫ్లైట్ మెయింటెనెన్స్ డిపోను మహబూబాబాద్ సమీపంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ డిపో నిర్మాణానికి అవసరమైన 409.1 ఎకరాల భూమిని రైల్వే శాఖకు అప్పగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్‌రెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, అనిల్‌కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు మరో బోనస్..

-మొదటిపేజీ తరువాయి



విశేషం. ఇటీవల దసరా బోనస్‌గా ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ. 1.54 లక్షల వరకు చెల్లించారు. ఇప్పుడు ప్రకటించిన దీపావళి బోనస్‌తో కలిపి, కేవలం రెండు పండుగలకు ఒక్కో కార్మికుడు సగటున/గరిష్ఠంగా రూ. 2.65 లక్షల వరకు ప్రయోజనం పొందనున్నారు. ఈ రెండు బోనస్‌ల కోసం సింగరేణి సంస్థ మొత్తంగా రూ. 1,020 కోట్లకు పైగా వెచ్చిస్తోంది. ఇది కార్మికుల పట్ల యాజమాన్యం నిబద్ధతను తెలియజేస్తోంది.

ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బోనస్ మొత్తాన్ని నవంబర్ 5వ తేదీన నేరుగా అర్హులైన కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి సంబంధిత విభాగాలను ఆదేశించారు. ఈ బోనస్ నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (బీజఔూ) పరిధిలోని కార్మికులకు మాత్రమే వర్తిస్తుందని, అధికారులకు ఇది వర్తించదని యాజమాన్యం స్పష్టం చేసింది. గత ఆర్థిక సంపత్సరంలో భూగర్భ గనుల్లో కనీసం 190 రోజులు, ఓపెన్‌కాస్ట్ గనులు లేదా సర్ఫేస్ విభాగాల్లో 240 రోజులు పనిచేసిన వారికి పూర్తి బోనస్ లభిస్తుంది. కనీసం 30 రోజులు పనిచేసిన వారికి, వారు పనిచేసిన దినాల నిష్పత్తి ప్రకారం బోనస్ చెల్లిస్తారు. ఒకదాని తర్వాత ఒకటిగా రెండు భారీ బోనస్‌లు ప్రకటించడంతో సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్ణయం వారిలో పండుగ ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.

కమలంలో రాజకీయ కదలికలు



హైదరాబాద్ : తెలంగాణ బీజేపీలో ఒక్కసారిగా రాజకీయ కదలికలు పెరగడం చర్చనీయాంశంగా మారింది. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహా కీలక నేతలు ఢిల్లీకి వెళ్లడం, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌లతో సమావేశం కానున్నారన్న సమాచారం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇంతకీ తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతోంది? అధిష్టానం ఏదైనా కొత్త వ్యూహానికి పదును పెడుతోందా? రాష్ట్రంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసేందుకు ఈ సమావేశం వేదిక కానుందా?ఒక రాష్ట్రానికి చెందిన కీలక నేతలను పార్టీ అధిష్టానం అత్యవసరంగా ఢిల్లీకి పిలవడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటాల వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నప్పుడు ఈ సమావేశంపై ఆసక్తి మరింత పెరుగుతుంది.బండి సంజయ్‌కు కేంద్ర ప్రభుత్వంలో బాధ్యతలు ఉండటంతోపాటు తెలంగాణ రాజకీయాల్లోనూ ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎంపీగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్వీ సుభాష్ వంటి పార్టీ ప్రతినిధులు కూడా ఈ చర్చల్లో పాల్గొనడం ద్వారా రాజకీయ అంశాలతోపాటు పార్టీ కార్యక్రమాలపై సమన్వయం జరిగే అవకాశం ఉంది.అయితే ఈ భేటీ వెనుక నిర్దిష్టంగా ఏ నిర్ణయం ఉందనే దానిపై అధికారిక ప్రకటన వెలువడే వరకు అంచనాలను వాస్తవాలుగా పరిగణించలేం. అయినప్పటికీ, రాష్ట్ర నేతలతో జాతీయ నాయకత్వం చర్చలు జరపడం ద్వారా తెలంగాణపై పార్టీ దృష్టి ఎలా ఉందో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.తెలంగాణలో బీజేపీ తన రాజకీయ విస్తరణ కోసం కేవలం రాష్ట్రస్థాయి సమావేశాలకే పరిమితం కాకుండా, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తున్నట్లు గతంలో వెలువడిన నివేదికలు సూచిస్తున్నాయి. బూత్ కమిటీల బలోపేతం, జిల్లాల్లో పార్టీ కార్యకలాపాల విస్తరణ, స్థానిక నాయకులతో సమన్వయం వంటి అంశాలకు జాతీయ నాయకత్వం ప్రాధాన్యం ఇస్తోంది.ఈ వ్యూహం వెనుక ప్రధాన ఉద్దేశం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతోపాటు భవిష్యత్తులో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయడంగా కనిపిస్తోంది. అయితే సంస్థాగతంగా పార్టీని విస్తరించడం ఒక అంశమైతే, ఆ బలాన్ని ఓట్ల రూపంలోకి మార్చుకోవడం మరో అంశం. అందుకు స్థానిక సమస్యలపై నిరంతరం స్పందించడం, ప్రజలతో సంబంధాలు పెంచుకోవడం కీలకం కానుంది.తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్‌ను కూడా రాజకీయంగా ఎదుర్కోవాలన్న వ్యూహంపై బీజేపీ నాయకత్వం గతంలో చర్చించినట్లు వార్తలు వచ్చాయి. రెండు పార్టీలపై విమర్శలు చేయడంతోపాటు, ప్రజా సమస్యలను తమ రాజకీయ కార్యాచరణలో భాగం చేసుకోవాలని రాష్ట్ర నాయకత్వానికి సూచించినట్లు నివేదికలు వెల్లడించాయి.విద్యార్థుల సమస్యలు, రైతుల ఇబ్బందులు, ఉద్యోగుల డిమాండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై బీజేపీ ఎలాంటి కార్యాచరణ రూపొందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. నిరసనలు ప్రకటించడం ఒక్కటే సరిపోదు. ఆయా సమస్యలపై నిరంతర పోరాటం చేయడంతోపాటు, వాటికి పరిష్కారాలు చూపించే ప్రయత్నం కూడా పార్టీకి అవసరం.తెలంగాణ బీజేపీకి మరో ముఖ్యమైన అంశం అంతర్గత సమన్వయం. రాష్ట్రంలో పార్టీని విస్తరించాలంటే కీలక నాయకులంతా ఒకే దిశలో పనిచేయాల్సి ఉంటుంది. నాయకుల మధ్య విభేదాలు, వేర్వేరు వర్గాలుగా పనిచేస్తున్నారనే ప్రచారం పార్టీ కార్యకర్తల్లో గందరగోళానికి దారితీయవచ్చని గతంలో వచ్చిన నివేదికలు పేర్కొన్నాయి.ఈ నేపథ్యంలో బండి సంజయ్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి నేతలతో ఢిల్లీలో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రాష్ట్రంలోని వివిధ నాయకుల అభిప్రాయాలను సమన్వయం చేయడం, బాధ్యతలను స్పష్టంగా నిర్దేశించడం, పార్టీ కార్యక్రమాలకు ఒకే కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ సమావేశంలో అంతర్గత విభేదాలపై చర్చ జరుగుతుందా, కొత్త బాధ్యతలు అప్పగిస్తారా అన్నది అధికారిక సమాచారం వెలువడితేనే స్పష్టమవుతుంది.తెలంగాణలో బీజేపీ తన రాజకీయ ప్రాధాన్యాన్ని పెంచుకోవాలంటే జాతీయ నాయకత్వం నుంచి వచ్చే ఆదేశాలతోపాటు రాష్ట్ర ప్రజల సమస్యలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది. స్థానిక ఎన్నికల్లో పోటీ, బూత్ స్థాయి నిర్మాణం, ప్రజా ఉద్యమాలు, నాయకుల మధ్య సమన్వయం.. ఈ నాలుగు అంశాలు పార్టీ భవిష్యత్ రాజకీయ ప్రణాళికలో కీలకంగా మారే అవకాశం ఉంది.అందుకే ఇప్పుడు అందరి దృష్టి ఢిల్లీ సమావేశంపై ఉంది. ఈ భేటీ సాధారణ సమీక్షకే పరిమితమవుతుందా? లేక తెలంగాణ బీజేపీ రాజకీయ కార్యాచరణలో కొత్త మార్పులకు నాంది పలుకుతుందా? అనేది సమావేశం అనంతరం వెలువడే ప్రకటనలు, ఆ తర్వాత రాష్ట్రంలో పార్టీ చేపట్టే కార్యక్రమాలను బట్టి అర్థమవుతుంది.మొత్తానికి తెలంగాణ బీజేపీలో ఏదో జరుగుతోందన్న ఆసక్తి వెనుక ప్రధాన ప్రశ్న ఒక్కటే ? అధిష్టానం రూపొందించే వ్యూహాన్ని రాష్ట్ర నాయకత్వం క్షేత్రస్థాయిలో ఎంత సమర్థంగా అమలు చేస్తుంది? దానికి సమాధానం ఢిల్లీ భేటీ తర్వాత పార్టీ తీసుకునే నిర్ణయాల్లోనే కనిపించనుంది.

రేషన్ బియ్యం స్కామ్ గుట్టురట్టు..

రీసైక్లింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో విక్రయం

హైదరాబాద్ : హైదరాబాద్ పరిధిలో దర్జాగా సాగుతున్న భారీ రేషన్ బియ్యం మాఫియా అక్రమాలను సివిల్ సప్లైస్, విజిలెన్స్ చెక్ పెట్టాయి. పేదలకు ప్రభుత్వం అతి తక్కువ ధరకు లేదా ఉచితంగా సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని దళారులు అక్రమ మార్గాల్లో సేకరించి, వాటిని రీ-సైక్లింగ్ చేసి మార్కెట్లో విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన సివిల్ సప్లైస్, విజిలెన్స్ అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. కర్మన్ ఘాట్ పరిసరాల్లోని ప్రముఖ రైస్ డిపోలు, గోదాములపై ఉన్నతాధికారులు దాడులు చేశారు. ఈ సోదాల్లో పెద్ద ఎత్తున నిల్వ ఉంచిన రేషన్ బియ్యం సంచులు, కల్తీ ప్రాసెసింగ్ యంత్రాలను అధికారులు సీజ్ చేశారు. రేషన్ లబ్ధిదారుల నుంచి లేదా రేషన్ డీలర్ల నుంచి అతి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని మాఫియా ఏజెంట్లు సేకరిస్తారు. ఇలా సేకరించిన లావు బియ్యాన్ని రైస్ మిల్లులు, డిపోల్లో ప్రత్యేక యంత్రాల ద్వారా పాలిష్ పట్టిస్తారు. దీనివల్ల బియ్యం తెల్లగా, సన్న బియ్యం మాదిరిగా కనిపిస్తాయి. రీ సైకిల్ చేసిన ఈ బియ్యాన్ని ప్రముఖ, పేరుగాంచిన బ్రాండెడ్ కంపెనీల కవర్లు, డూప్లికేట్ బ్యాగుల్లో ప్యాక్ చేస్తారు. మార్కెట్లో ఈ కల్తీ బియ్యాన్ని కిలో రూ. 80 నుంచి రూ. 100 వరకు విక్రయిస్తూ వినియోగదారులను దారుణంగా మోసం చేస్తున్నారు.రేషన్ బియ్యాన్ని పదే పదే పాలిష్ చేయడం ద్వారా వాటిలో ఉండాల్సిన పోషకాలు కోల్పోతాయి. ప్రాసెసింగ్ సమయంలో వాడే రసాయనాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రేషన్ అక్రమ తరలింపునకు సహకరిస్తున్న డీలర్లు, మిల్లుల యజమానులు, దళారులపై పి.డి. యాక్ట్ కింద కేసు నమోదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలు జరగకుండా బయోమెట్రిక్ ట్రాకింగ్, జీపీఎస్ వంటి కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ తెలిపింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512